

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:53 DAY,JULY 21,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :53 మంగళవారం, జూలై 21, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్

## కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

ఢిల్లీలో నీట్ విద్యార్థుల ఆందోళనపై పోలీసుల లాఠీఛార్జ్

కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

విద్యార్థులకు అండగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్



తెలంగాణ పత్రిక : నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు ఆయన తన పూర్తి మద్దతు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు వారి గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ప్రయోగిస్తోందని ఆరోపించారు. "నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పడిన ప్రతి దెబ్బ.. ప్రశ్నలన్నా, నిజమన్నా బీజేపీకి ఉన్న భయాన్ని బహిర్గతం చేస్తోంది. నీట్ కుంభకోణంపై కేంద్రం ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలి. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని తన మిగతా2లో

# ఒడెసా తీరంలో ఘోరం..

## ధాన్యం నౌకపై క్షిపణుల వర్షం.. నలుగురు భారతీయులు మృతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఉక్రెయిన్‌లోని ఒడెసా ఓడరేవు సమీపంలో జరిగిన క్షిపణి దాడిలో నలుగురు భారతీయులు ప్రాణాలు కోల్పోవడం విషాదాన్ని మిగిల్చింది. ధాన్యం రవాణా చేస్తున్న ఎంవీ గోల్డెన్ లియో అనే వాణిజ్య నౌకపై దాడి జరగడంతో మరో భారతీయుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఒడెసా ఓడరేవు సమీపంలో జరిగిన క్షిపణి దాడిలో నలుగురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం రవాణా చేస్తున్న ఎంవీ గోల్డెన్ లియో అనే వాణిజ్య నౌకపై క్షిపణుల మిగతా2లో



# కొణిజర్ల మండలంలో రూ.300 కోట్ల గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమ ప్రారంభం

వ్యవసాయ రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం

రైతు ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ పత్రిక జూలై 20 ఖమ్మం:ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ పరిశ్రమ ప్రారంభం ద్వారా ఖమ్మం జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడను న్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన మిగతా2లో



# గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

## రైతులకు మంత్రి తుమ్మల పిలుపు..



తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా: కొనిజర్ల మండలం అంజనాపురంలో నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని మిగతా11లో

# రూ.10వేలు చెల్లించి ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

వారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తాం..

రూ.5లక్షల సహాయం అందజేస్తాం..

ఇంటి స్థలంలేని పేదల కల నెరవేరుస్తాం..

పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారు..



హైదరాబాద్, జులై 20 : క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ఫ్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే మిగతా2లో




# బీఆర్ఎస్ లోనే కొనసాగుతా

హైదరాబాద్ : పార్టీ మారుతున్నారనే ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించారు. తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోనని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇటీవల తన పార్టీ మార్పుపై సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో వస్తున్న వార్తలకు ఆయన చెక్ పెట్టారు. మిగతా2లో



# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

-నీట్ వివాదంపై కేంద్రమంత్రి నడ్డాతో భేటీ

-విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్

-ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ...

నిరసనకారులపై లాఠీఛార్జ్

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

# మహిళా అధికారిణిపై వేధింపుల కేసు..

- ఐపీఎస్ శిక్షణలో లైంగిక వేధింపుల కేసు.. ట్రైనీ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం
- హైదరాబాద్‌లోని బంధువుల ఇంట్లో విషం తాగి అపస్మారక స్థితిలోకి
- అంతకుముందు తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని సోషల్ మీడియాలో పోస్ట్

తెలంగాణ పత్రిక : హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (ఎస్‌వీపీఎన్‌పీఏ)లో శిక్షణ పొందుతున్న ఐపీఎస్ ట్రైనీ




అధికారి ఉదయ్ మిగతా2లో



## దీక్ష విరమించిన సోనమ్ వాంగ్‌చుక్

2

# బహదూర్‌గూడ భూములపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు




తెలంగాణ పత్రిక : శంషాబాద్ మండలం, బహదూర్‌గూడ భూములపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు మిగతా2లో

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్.. కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు ఆయన తన పూర్తి మద్దతు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు వారి గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ప్రయోగిస్తోందని ఆరోపించారు. "నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పడిన ప్రతి దెబ్బ.. ప్రశ్నలన్నా, నిజమన్నా బీజేపీకి ఉన్న భయాన్ని బహిర్గతం చేస్తోంది. నీట్ కుంభకోణంపై కేంద్రం ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలి. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజైన సోమవారం, కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో సమూల సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ వారు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి.

## ఒడెసా తీరంలో ఘోరం..

ధాన్యం రవాణా చేస్తున్న ఎంవీ గోల్డెన్ లియో అనే వాణిజ్య నౌకపై క్షిపణుల వర్షం కురిసింది. మరో భారతీయుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందివిదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూూ) తెలిపిన వివరాల ప్రకారం, గినియా-బిస్సావు జెండాతో ఎంవీ గోల్డెన్ లియో నౌక ప్రయాణిస్తోంది. జూలై 19న ఒడెసా నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే క్షిపణి దాడికి గురైంది. నౌకలో మొత్తం 17 మంది సిబ్బంది ఉండగా, వారిలో ఐదుగురు భారతీయులు ఉన్నారు. దాడిలో నలుగురు భారతీయులు మరణించగా, మరో భారతీయుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారత ప్రభుత్వం, గాయపడిన భారతీయుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ బాధితులకు అవసరమైన సహాయం అందిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది ఘటనపై స్పందించిన భారత్, వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక పౌర సిబ్బంది ప్రాణాలకు ముప్పు కలిగించడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని పేర్కొంది. సాయుధ ఘర్షణల సమయంలో కూడా అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛను గౌరవించాలని అన్ని పక్షాలకు పిలుపునిచ్చింది. ఉక్రెయిన్ అధికారులు ఈ దాడికి రష్యా కారణమని ఆరోపిస్తున్నప్పటికీ, భారత్ తన ప్రకటనలో ఏ దేశం పేరును ప్రస్తావించలేదు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది. గినియా-బిస్సావు జెండాతో ప్రయాణిస్తున్న ఈ నౌకలో భారతీయులు, సిరియా పౌరులు సిబ్బందిగా ఉన్నారు. దాడి అనంతరం రాత్రంతా గాలింపు, సహాయక చర్యలు కొనసాగాయని ఉక్రెయిన్ ఓడరేవుల ప్రాధికార సంస్థ తెలిపింది. ఘటనలో తొమ్మిది మంది సిబ్బంది, ఒక మెరైన్ పైలట్ మృతి చెందగా, 17 మంది సిబ్బందిలో ఎనిమిది మందిని సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించింది. ఎల్ఎస్ఈజీ షిప్పింగ్ డేటా ప్రకారం, గోల్డెన్ లియో నౌక ముంబైకి చెందిన ఓషన్ గ్రేస్ షిప్పింగ్ లిమిటెడ్ యాజమాన్యంలో ఉండగా, ఫ్రెండ్స్ షిప్పింగ్ కో ఎస్ఏ నిర్వహిస్తోంది. 2022లో రష్యా -- ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి నల్ల సముద్రం ప్రపంచంలోనే అత్యంత కీలక యుద్ధ ప్రాంతంగా మారింది. ఈ ప్రాంతం గుండా జరిగే ధాన్యం రవాణా ప్రపంచ ఆహార భద్రతకు కీలకం. అయితే ఇటీవల ఇరు దేశాలు పరస్పరం ఓడరేవులు, ఇంధన మౌలిక సదుపాయాలు, సరుకు రవాణా నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు పెంచడంతో వాణిజ్య నౌకాయానం తీవ్రంగా దెబ్బతింటోంది. ప్రపంచ గోధుమ ఎగుమతుల్లో సుమారు 6 శాతం, మొక్కజొన్న ఎగుమతుల్లో దాదాపు 11 శాతం ఉక్రెయిన్ వాటా ఉండటంతో ఈ దాడులు అంతర్జాతీయ ఆహార సరఫరాపై కూడా ప్రభావం చూపుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. రష్యా దాడుల కారణంగా ఉక్రెయిన్ ధాన్యం ఎగుమతి సామర్థ్యం గణనీయంగా తగ్గగా, ఉక్రెయిన్ దాడుల నేపథ్యంలో రష్యా కూడా అజోవ్ సముద్రం గుండా జరిగే తన ధాన్యం రవాణాపై పరిమితులు విధించినట్లు అంతర్జాతీయ నివేదికలు పేర్కొంటున్నాయి

# కొణిజర్ల మండలంలో రూ.300 కోట్ల గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమ ప్రారంభం

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ పరిశ్రమ ప్రారంభం ద్వారా ఖమ్మం జిల్లా వ్యవసాయ,పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ,ఖమ్మం వంటి వ్యవసాయ ఆధారిత జిల్లాల్లో రైతులకు అధిక దిగుబడి,మెరుగైన ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ సాగుకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎల్‌నినో,వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతులకు స్థిరమైన ఆదాయం అందించే కమర్షియల్ పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.45 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని చెప్పారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.దేశంలో పామ్ ఆయిల్ వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు మలేషియా,ఇండోనేషియా వంటి దేశాల నుంచి దిగుమతులపై ఆధారపడుతున్నామని,భవిష్యత్తులో దేశ అవసరాలను స్వదేశీ ఉత్పత్తితో తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం వివరించారు.కొణిజర్లలో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ ద్వారా భవిష్యత్తులో దేశానికి అవసరమైన ఆయిల్ పామ్ విత్తనాలను కూడా ఇక్కడి నుంచే అందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.113 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సమగ్ర పరిశ్రమలో సీడ్ జెనెటిక్స్,సీడ్ గార్డెన్,నర్సరీ, పరిశోధన అండ్ అభివృద్ధి (ఆర్ అండ్ డి),మిల్లింగ్,రిఫైనింగ్ వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారని తెలిపారు.దీని ద్వారా ఈ ప్రాంతం ఆగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు.రైతు కేవలం పంట పండించే స్థాయిలోనే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులు, కమర్షియల్ వ్యవసాయం వైపు అడుగులు వేస్తేనే "రైతే రాజు" అనే భావన నిజమైన అర్థంలో సాకారమవుతుందని భట్టి విక్రమార్క అన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా సహా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రైతాంగానికి అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు,గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు,రైతులు,వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.10వేలు చెల్లించి ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ఫ్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**వారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తాం..**

క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (సోమవారం) ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, LIG ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.

**రూ.5లక్షల సహాయం అందజేస్తాం..**

వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. జఖ=జులో మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు.

**ఇంటి స్థలంలేని పేదల కల నెరవేరుస్తాం..**

ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తున్నామని పేర్కొన్నారు. పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఫ్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ఫ్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.

**పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారు..**

చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారని అన్నారు. ఈ పథకం ఫెయిల్ అయితే విమర్శించాలని కొందరు సంతోషపడ్డారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు ఇంటి కల నెరవేర్చాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలా ఇళ్లు కట్టించి ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## బహదూర్‌గూడ భూములపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు సోమవారం ఆ పిటిషన్‌పై విచారణ జరిపింది. సర్వే నంబర్లు 3, 4లో ఉన్న 28 ఎకరాల భూమిలో పిటిషనర్లు 30 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. పిటిషనర్లుగా ఉన్న నలుగురు రైతుల పాస్ పుస్తకాల్లో అధికారుల సంతకాలు లేవని, కొన్నేళ్లుగా అక్కడ వ్యవసాయం చేస్తున్నారు కాబట్టే తమ భూమి అంటున్నారని ఆయన హైకోర్టుకు తెలిపారు. ఆ భూమి ప్రభుత్వ భూమి అని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నలుగురు రైతుల భూముల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు జారీ చేసింది.

## బీఆర్ఎస్ లోనే కొనసాగుతా: ఎమ్మెల్యే మల్లారెడ్డి

పార్టీ మారుతున్నారనే ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించారు. తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోనని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇటీవల తన పార్టీ మార్పుపై సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో వస్తున్న వార్తలకు ఆయన చెక్ పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన మల్లారెడ్డి.. పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. తనపై జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై తనకు పూర్తిగా విశ్వాసం ఉందన్నారు. పార్టీ బలోపేతం కోసం గతంలో ఎలా పనిచేశానో, ఇకముందు కూడా అదే విధంగా పనిచేస్తానని తెలిపారు.

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు.సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

## దీక్ష విరమించిన సోనమ్ వాంగ్‌చుక్

ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షను విరమించారు. సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు సమావేశమయ్యారు. అనంతరం సోనమ్.. తన దీక్షను విరమించారు. దీంతో గత 23 రోజులుగా ఆయన చేస్తున్న దీక్ష ముగిసినట్లు అయింది. నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్, విద్యావ్యవస్థలోని లోపాలు నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారు. జూన్ 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆయన ఈ దీక్ష ప్రారంభించారు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద ఆయన చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఆయన్ని సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆయన తన దీక్షను కొనసాగించారు. సోనమ్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఆదివారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. కాక్రోచ్ పార్టీ జులై 20వ తేదీన చేపట్టిన చలో పార్లమెంట్ యాత్రకు కూడా ఆయన మద్దతు ప్రకటించిన విషయం విదితమే.

## మహిళా అధికారిణిపై వేధింపుల కేసు..

మోతీనగర్‌లోని తన బంధువుల నివాసంలో ఉదయ్ కృష్ణారెడ్డి విషపూరిత పదార్థం సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. బంధువులు వెంటనే అతడిని ఎస్ఆర్ నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.

**ఆరోపణలు అవాస్తవం అంటూ సోషల్ మీడియా పోస్ట్**

ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి ముందు ఉదయ్ కృష్ణారెడ్డి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. తనపై వచ్చిన ఫిర్యాదులు, పుకార్లన్నీ నిరాధారమైనవని, వాటిలో ఎలాంటి నిజం లేదని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, కచ్చితంగా న్యాయం గెలుస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలను ప్రసారం చేయాలని మీడియాను కోరారు.

**బాధితురాలి ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు**

30 ఏళ్ల మహిళా ఐపీఎస్ ట్రైనీ అధికారిణి ఆదివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై ఫిర్యాదు చేశారు. జూన్ 23 నుంచి జులై 10 మధ్య శిక్షణ సమయంలో అతను తనను లైంగికంగా వేధించాడని ఆమె ఆరోపించారు. వాట్సాప్ ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, తోటి ట్రైనీల ముందు తన గురించి తప్పుడు ప్రచారం చేయడం, మరో ట్రైనీతో తనకు లైంగిక సంబంధం అంటగట్టడం వంటివి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఫోన్ లాక్కుని, పాస్‌వర్డ్ చెప్పాలంటూ బెదిరించి, వ్యక్తిగత సందేశాలను చూశాడని ఆరోపించారు. అంతటితో ఆగకుండా తనకు తెలియకుండా తన ప్రైవేట్ వీడియోను రికార్డ్ చేసి, బ్లాక్‌మెయిల్ చేసే ఉద్దేశంతో దాన్ని తన భర్తకు పంపాడని ఆమె తన ఫిర్యాదులో వివరించారు.

**పోలీసుల కేసు నమోదు.. దర్యాప్తు**

బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 74, 75, 77, 78, 79, 127(2), 115(2), 351(2) లతో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66జు, 67ూ కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన తర్వాత ఉదయ్ కృష్ణారెడ్డి పోలీస్ అకాడమీ నుంచి వెళ్లిపోయి బంధువుల ఇంట్లో ఆత్మహత్యకు ప్రయత్నించారు.

# పేద ప్రజల భూములు దోచుకుంటే ఊరుకోము: సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ హెచ్చరిక

**-నల్లకుంట గ్రామం రైతులకు తీవ్ర నష్టం.. రియల్ ఎస్టేట్ దందా వెనుక ఉన్న అధికారులెవరు?**
**-రెవెన్యూ డిపార్ట్‌మెంట్ తీరుపై సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకుడు పందూరి వీరబాబు తీవ్ర ఆగ్రహం**

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 20



దమ్మపేట (భద్రాద్రి కొత్తగూడెం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పనితీరుపై సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకుడు పందూరి వీరబాబు తీవ్రంగా మండిపడ్డారు. మండల ఆఫీసులో సామాన్య ప్రజలు భరించలేని స్థాయిలో భూ దందాలు జరుగుతున్నాయని, తహశీల్దార్ ఆఫీస్‌ను కొందరు వ్యాపార నిలయంగా మార్చేశారని ఆరోపించారు. "కేవలం ఒక తహశీల్దార్‌ను సస్పెండ్ చేసినంత మాత్రాన ఈ సమస్య తీరదు. కింది స్థాయి అధికారులు, దళారులు కలిసి భూ దందాలకు సహకరిస్తున్నారు. పొరపాటు చేస్తున్న ప్రతి ఒక్కరినీ గుర్తించి కుక్కేడు వేళ్లతో సహా పీకేయాలి."

**-పందూరి వీరబాబు**

అక్రమాల తీరుపై పందూరి వీరబాబు లేవనెత్తిన ప్రధానాంశాలు: దమ్మపేటలో సర్వే నంబర్ 589/ అక్రమాలు: దమ్మపేట పరిధిలో సర్వే నంబర్ 589/ లో భూములను కొనుగోలు చేసి, ఇతర సర్వే నంబర్ల పేర్లు వేసి దర్జాగా అమ్మకాలు సాగిస్తున్నారు. మల్లారం నుండి మందలపల్లి వరకు భూ దందా: మల్లారం నుంచి మందలపల్లి వరకు ఉన్న 600 ఎకరాల చిల్లర భూమిలో రియల్ ఎస్టేట్ దందా విపరీతంగా సాగుతోంది. పదివేల రూపాయలకు కొన్న భూమికి దొంగ పట్టాలు సృష్టించి, పది లక్షల రూపాయలకు అమ్ముతున్నారు. ఏజెన్సీ భూముల్లో గిరిజనులకు అన్యాయం: ఏజెన్సీ ప్రాంతాల్లో అమాయక గిరిజనులను మోసం చేస్తూ, భూములు కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నాస్త్రాలు: కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి తప్పులు జరగవని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. కానీ, పేదవాడు ఉండటానికి గుడిసె వేసుకుంటే కూల్చడానికి జెసిబీలు పెట్టే అధికారులు, ఈ రియల్ ఎస్టేట్ దందాను ఎందుకు ఆపలేకపోతున్నారని ప్రశ్నించారు.

**-పత్రికా విలేకరులకు ధన్యవాదాలు:**

మండలంలో జరుగుతున్న భూ దందాలను వెలికితీసి, ప్రజలకు నిజాలను తెలియజేస్తున్న విలేకరుల పాత్రను పందూరి వీరబాబు అభినందించారు. అధికారులు స్పందించి ప్రజలకు న్యాయం చేసే వరకు విలేకరులందరూ ఇలాగే సమాచారాన్ని బయటకు తీసుకురావాలని కోరారు. పేద ప్రజల పక్షాన తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# వేములూరు ఘటనలో ఫారెస్ట్ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

**-సస్పెన్షన్‌తో సరిపోదు.. బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి**

కొత్తగూడెం, జూలై 20 (తెలంగాణ పత్రిక):





అశ్వాపురం మండలం మణుబోతులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని వేములూరు గ్రామంలో ఆదివాసులపై జరిగిన ఘటనలో సంబంధిత ఫారెస్ట్ అధికారులను కేవలం సస్పెండ్ చేయడం సరిపోదని, వారిపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కొత్తగూడెంలో నిర్వహించిన ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, జూన్ 17న వేములూరు గ్రామానికి చెందిన ఆదివాసీలు తమ తాతలు, ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమిలో విత్తనాలు వేస్తుండగా, ఎలాంటి ముందస్తు సమాచారం లేదా హెచ్చరికలు ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు జేసీబీలతో వెళ్లి ట్రెంచ్‌లు తవ్వడం ప్రారంభించారని తెలిపారు. దీనిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆదివాసులపై, ముఖ్యంగా మహిళలపై విచక్షణారహితంగా దాడి చేసి, అనంతరం వారిపైనే కేసులు నమోదు చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులకు మెమోలు ఇవ్వడం లేదా సస్పెండ్ చేయడం మాత్రమే కాకుండా, దాడికి పాల్పడిన అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఆదివాసుల సాగు హక్కులను పరిరక్షించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం, ఎస్సీ, ఎస్టీ హక్కుల పోరాట సమితి నాయకులు బొమ్మెర శ్రీను, బీసీ సంఘ నాయకులు మెట్టెల సైదుబాబు, బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమెళ్ల శంకర్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పెద్దగ్గోని ఆదిలక్ష్మి, పీవైఎల్ పట్టణ అధ్యక్షుడు లిక్కీ నరేష్, ఐఎఫ్‌టీయూ నాయకుడు మల్లేష్, బాధితులు గంగమ్మ, సోయమ్మ, జ్యోతి, సీతమ్మ, గ్రామ పెద్ద ధర్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం డివిజన్ కేంద్రంలోనే ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం కొనసాగించాలి






**-కలెక్టర్ కార్యాలయానికి తరలింపు నిర్ణయాన్ని విరమించుకోవాలని జాయింట్**
**-కలెక్టర్‌కు ప్రజా సంఘాల వినతి**

కొత్తగూడెం, జూలై 20 (తెలంగాణ పత్రిక):

కొత్తగూడెం డివిజన్ కేంద్రంలో గత మూడు నుంచి నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి (ఏఎస్‌డబ్ల్యూఓ) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలించే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల ప్రజలకు ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గత ఎనిమిది నెలలుగా కార్యాలయాన్ని నిర్వీర్యం చేసేలా విద్యుత్, తాగునీటి సౌకర్యాలు లేకుండా, కార్యాలయ బోర్డు, సమాచార హక్కు చట్టం బోర్డు కూడా లేకుండా నిర్లక్ష్యంగా ఉంచారని ఆరోపించారు. ఇప్పుడు కార్యాలయాన్ని కలెక్టర్ కార్యాలయానికి తరలించేందుకు ప్రయత్నించడం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. కార్యాలయ భవనానికి అద్దె చెల్లించడం లేదనే కారణంతో కార్యాలయాన్ని ఖాళీ చేయిస్తున్నారని, నిజంగా కార్యాలయాన్ని కొనసాగించాలనే ఉద్దేశం ఉంటే కొత్తగూడెంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో అందుబాటులో ఉన్న భవనాల్లో ఏర్పాటు చేసి సేవలు కొనసాగించవచ్చని సూచించారు. అధికారుల సౌలభ్యం కోసం కాకుండా ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం డివిజన్ కేంద్రంలోనే కొనసాగితే కళ్యాణలక్ష్మి, దళిత బంధు, రుణాలు, కులాంతర వివాహ ప్రోత్సాహకాలు, విద్యార్థుల ఉపకార వేతనాలు, హాస్టల్ వ్యవహారాలు తదితర సంక్షేమ పథకాల అమలులో దళితులకు సులభంగా సేవలు అందుతాయని తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారితో మాట్లాడి కొత్తగూడెంలోనే కార్యాలయం కొనసాగించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సారథి, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం, ఎస్సీ, ఎస్టీ హక్కుల పోరాట సమితి నాయకులు బొమ్మెర శ్రీను, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమెళ్ల శంకర్, ఎస్సీ, ఎస్టీ నాయకులు రవి, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం, పీడీఎస్‌యూ నాయకులు జీవన్, సాగర్, సాయి, బీసీ సంఘం జిల్లా నాయకులు మెట్టెల సైదుబాబు, ప్రజా సంఘాల నాయకులు నవీన్, పీవైఎల్ పట్టణ అధ్యక్షుడు లిక్కీ నరేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పెద్దగ్గోని ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో జెప్టో డెలివరీ బాయ్ మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 20 తెలంగాణ పత్రిక.



జెప్టో డెలివరీ బాయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన సోమవారం నాడు నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రహమత్ అన్సారీ (19) హైదరాబాదులోని ఫిల్జానా, గోల్కొండ కిల నివాసి ఇతను జెప్టో డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. సోమవారం నాడు మధ్యాహ్నం జెప్టో కు సంబంధించిన వస్తువులను డెలివరీ చేయుటకు తన ఎలక్ట్రిక్ బైక్ పై వెళ్తుండగా పుప్పాలగూడ పైప్లైన్ రోడ్డులో హీరో షోరూం సమీపంలో వాటర్ ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతనిని భూమి ఆసుపత్రికి తరలించగా అప్పటికే జెప్టో బాయ్ రహమత్ అన్సారీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్ర భుత్వాసుపత్రికి తరలించారు ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని డ్రైవర్ పై కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తును చేపట్టారు.

# అమరుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయండి

**-పోచారం, అమర్‌సింగ్ తండాల్లో పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ**



ఇల్లందు, జూలై 20 (తెలంగాణ పత్రిక):

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు అమరుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప బహిరంగ సభను ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ఇల్లందు మండలం పోచారం పంచాయతీ పరిధిలోని పోచారం, అమర్‌సింగ్ తండా గ్రామాల్లో వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 3న అనారోగ్యంతో మరణించిన కామ్రేడ్ అరుణోదయ నాగన్న సాంస్కృతిక ఉద్యమానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న సంతాప సభకు కవులు, కళాకారులు, కళాభిమానులు, ప్రజాసంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పోచారం కార్యదర్శి తుడుం శ్రీను, పోచారం మాజీ సర్పంచ్ శ్రీను, ఉపసర్పంచ్ కోడి పాపయ్య, రాజాలు, ఏకిమ్స్ అధ్యక్షుడు లక్ష్మ, వార్డు సభ్యుడు లక్ష్మ, పీవైఎల్ కార్యదర్శి లక్ష్మణ్, పీవైఎల్ అధ్యక్షుడు సురేష్, మహేందర్, వెంకన్న, రాంచంద్, వాంకుడోతు రవి, మాజీ ఉపసర్పంచ్ లింగ, వార్డు సభ్యురాలు పార్వతి, బాధవత్ వీరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ?కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి: సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు




తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 20

దమ్మపేట:నీట్ ేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. శనివారం దమ్మపేటలో సిఐటియు ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్లేకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా మురహరి రఘు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి నీట్ పరీక్ష రాశారని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వ అసమర్థత వల్లే ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని మండిపడ్డారు. ఈ లీకేజీల వల్ల తీవ్ర మనస్తాపానికి గురై పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వరుసగా పలు పోటీ పరీక్షల పేపర్లు లీక్ అవుతుండటంతో విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా లీకేజీ బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ కుంభకోణానికి కారణమైన అధికారులు, మధ్యవర్తులు మరియు కోచింగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ?ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు కవులూరి రామకృష్ణ, సతీష్, శ్రీను, యుగంధర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ విద్యార్థులకు విద్యతో పాటు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలి

**-జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు**

జగిత్యాల, జూలై 20 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లాలో సుమారు 150 నుండి 200 వరకు ఆంధ విద్యార్థులు ఉన్నారని జిల్లాలో ఆంధ విద్యార్థులకు త్వరలో పాఠశాలను ఏర్పాటు చెసి విద్యాతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించాలని జగిత్యాల జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు చేశారు. అనంతరం జనార్దన్ మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రుల బాధ నుండి ఆంధులకు దూర భారం తగ్గించి ఆంధ కళ్లతో ఉన్న వారు ఈ చీకటి ప్రపంచం నుండి కొత్త వెలుగుల ప్రపంచం చూడాలంటే పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించినప్పుడే వీరికి కొత్త ప్రపంచం చూపించిన మార్గదర్శకులం అవుతమని ప్రభుత్వం వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరలో పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జగిత్యాల పట్టణ అధ్యక్షుడు చింత సుధీర్ పట్టణ ఉపాధ్యక్షుడు కిరణ్ సింగ్ సారంగాపూర్ మండల పిఓసి సభ్యులు బెక్కం ప్రవీణ్ మహమ్మద్ ఆజి గుండ్ల రాజు తదితరులు ప్రజావాణిలో పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పోరాటాలపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి

-ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్



జగిత్యాల, జూలై 20, (తెలంగాణ పత్రిక:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 2022లో మల్యాల ఎక్స్‌రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధం సందర్భంగా నమోదైన కేసు విచారణలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు నక్క సతీష్ బొల్లె అనిల్ లపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేయగా విచారణ ప్రక్రియలో భాగంగా ఎమ్మార్పీఎస్ తరపున న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో కలిసి కోర్టుకు హాజరై న్యాయపరమైన ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన పోరాటాల ఫలితమేనని ఉద్యమ నాయకులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం ఉద్యమించిన నాయకులపై కేసులు కొనసాగించడం సరైన చర్య కాదని ఉద్యమాల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరి ప్రదర్శించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన ఎమ్మార్పీఎస్ నాయకులపై నమోదైన అన్ని కేసులను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకుని ఉద్యమకారులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఉప సర్పంచ్ లను చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

-ప్రజావాణి లో వినతి పత్రం అందజేత.

జగిత్యాల రూరల్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 20




వెల్గటూర్ మండల్ రాంనగర్ గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ సంతకం లేకుండానే సర్పంచ్,కార్యదర్శి నిధులు డ్రా చేయడం జరిగింది.ఇట్టి విషయం పై ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన సందర్భంగా ఉప సర్పంచ్ల ఫోరం జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేసిన విన్నపం ఏమనగా ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ ఉండగానే సర్పంచులు, కార్యదర్శులు నిధులు దుర్వినియోగం చేస్తున్నారు.ఇంకా ఉప సర్పంచ్ల చెక్ పవర్ తొలగిస్తే గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం ఎంతలా జరుగుతుందో ఊహించవచ్చు. ఉప సర్పంచ్ల చెక్ పవర్ రద్దు అంశాన్ని ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం జరగకుండా కాపాడేది ఉపసర్పంచ్లు.అలాగే గ్రామ పంచాయతీలో ఎలాంటి జీతభత్యాలు లేకుండా సర్పంచ్లతో సమానంగా పనిచేసే ఒకే ఒక్క వ్యక్తి ఉప సర్పంచ్,అందుకని ఉప సర్పంచ్లకు కూడా నెలకు 5000,వార్డు మెంబర్లకు నెలకు 3000 చెల్లించాలని రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ లోని ప్రతి ఉప సర్పంచ్ కి అండగా ఉంటామని ఉప సర్పంచి ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగ తిరుపతి యాదవ్, రాంనూర్ ఉపసర్పంచ్ ఎంబటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

-రైతుల ఆందోళన నేపథ్యం లో జీవన్ రెడ్డి వ్యాఖ్యలు.

జగిత్యాల రూరల్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 20



రైతుల ఆందోళన నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జీవన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సాగునీటి సమస్యపై అఖిలపక్షం చేపట్టిన నిరసనలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జగిత్యాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన జీవన్ రెడ్డి 2024లో ఎస్సారెస్పీకి గ్రౌటింగ్, మరమ్మత్తు పనులు చేపట్టినా ప్రస్తుతం ఎస్సారెస్పీ, మిడ్ మానేరు ప్రాజెక్టులు నీరులేక వెలవెలబోతున్నాయని అన్నారు.సాగునీటి కోసం అఖిలపక్షంగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే పోలీసులు అడ్డుకున్నారని,ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. తనను ఎందుకు అడ్డుకున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇలాంటి అరాచక పరిస్థితులు ఎప్పుడూ చూడలేదని,ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం సాగులో ఉన్న సన్న వడ్ల పంట దీర్ఘకాలిక పంట అని, నీటి కొరత వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. హైడ్రో పవర్ ఉత్పత్తి కూడా శూన్యానికి చేరుకుందని,తాగునీరు, సాగునీటి అవసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఫుట్‌బాల్ వంటి కార్యక్రమాలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసే ప్రభుత్వం రైతుల కోసం అవసరమైన నిధులు కేటాయించలేదా అని ప్రశ్నించారు.ప్రాజెక్టుల నిర్వహణలో సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల భారీగా నీరు వృథాగా దిగువకు వెళ్లిందని, ఆ నీటిని సక్రమంగా వినియోగించి ఉంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదని ఆరోపించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# నీట్ పేపర్ లీక్ పై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

-కేంద్ర విద్యా శాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం
-విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్ చుక్ తో ప్రభుత్వం చర్చలు జరపాలి.
-జంతర్ మంతర్ నుండి పార్లమెంటుకు ర్యాలీగా వెళుతున్న విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండించిన సిపిఎం.
-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 20



నీట్ పేపర్ లీకుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరాహార దీక్ష చేపట్టిన సామాజిక కార్యకర్త సోనం వాంగ్ చుక్ తో చర్చలు జరిపి దీక్షను విరిమింప చేసేలాగా ప్రభుత్వ చర్యలు ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఢిల్లీలో సిజెపి విద్యార్థి సంఘాలు తలపెట్టిన పార్లమెంటు ర్యాలీ మరియు ధర్నాకు సంఘీభావం తెలుపుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఇరవై మూడు రోజుల నుండి ఎణామాజిక కార్యకర్త వాంగ్ చుక్ నిరాహార దీక్ష చేస్తుంటే కనీసం ప్రభుత్వం స్పందించకపోగా బలవంతంగా దీక్షను భగ్నం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు. నీతు పరీక్ష పేపరు లీకు అవడం వలన ఇరవై రెండు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టి వేయబడిందని దీనికి బాధ్యత వహించాల్సిన ప్రభుత్వం బాధ్యత వహించకపోగా విద్యార్థులకు న్యాయం చేయమని అడుగుతున్నందుకు నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. మనిషి ప్రాణాలు కన్నా విద్యార్థుల భవిష్యత్తు కన్నా మోడీ ప్రభుత్వానికి వారి పదవుల పైనే మక్కువ ఎక్కువ ఉందని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు నిరసన తెలియజేసే హక్కు రాజ్యాంగం కల్పిస్తే రాజ్యాంగానికి తోట్లు పొడిచే విధంగా ప్రజాస్వామ్య హక్కులను నిర్బంధాలతో మోడీ ప్రభుత్వం కాల రాస్తోందని దుయ్యబట్టారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం వారి నిరసనలు మాత్రం తమ అధికార యంత్రాంగం ద్వారా పోలీసులు ద్వారా అణిచివేసే పని చేస్తుందని విమర్శించారు. ఢిల్లీలో శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి బాసుపవాయువు వాటర్ కెనాల్ వంటివి ఉపయోగించి ఉద్యమాన్ని నిర్బంధంతో నిలిపివేసే కుట్రలు చేసిందని విమర్శించారు. నిర్బంధాలతో యువతలో వచ్చిన ఆవేశ ఆగ్రోశాలను ఆపడం మోడీ తరం కాదని కచ్చితంగా ఈ దేశ యువత మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మీ నందిపాటి రమేష్ నాయకులు విజయగిరి శ్రీనివాస్ ఎం ఎస్ ప్రకాష్ గడల నరసింహారావు రమేష్ బాబు బాలకృష్ణ రాములు రఘు తదితరులు పాల్గొన్నారు.

# రామవారంలో సింగరేణి డిస్పెన్సరీని పునఃప్రారంభించిన డైరెక్టర్ (పిడపి) కె. వెంకటేశ్వర్లు







-వీకేసీఎంలో నాలుగు నూతన క్రేన్ల ప్రారంభం
-రామవరం లో సింగరేణి డిస్పెన్సరీని పునః ప్రారంభం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 20

సోమవారం న సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవారంలో ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరించిన డిస్పెన్సరీని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు ఘనంగా పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పిడపి) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో డిస్పెన్సరీని ఆధునికీకరించి తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎం ఓ) డా. కిరణ్ రాజ్ మాట్లాడుతూ, ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ డిస్పెన్సరీలో ఒక స్టాఫ్ నర్స్ ను నిరంతరం అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన వైద్య సేవలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, రామవారంలో పునరుద్ధరించిన డిస్పెన్సరీ ద్వారా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని, ఈ వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**వికేసిఎం లో నాలుగు నూతన క్రేన్ల ప్రారంభం:**

డైరెక్టర్ (పిడపి) కె. వెంకటేశ్వర్లు వీకేసీఎం లో నూతనంగా కొనుగోలు చేసిన నాలుగు క్రేన్లను ప్రారంభించారు. ఈ క్రేన్ల వినియోగంతో గని నిర్వహణ పనులు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా సాగడంతో పాటు భద్రతా ప్రమాణాలు, ఉత్పాదకత మరింత మెరుగుపడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్రేన్లు భారీ యంత్ర పరికరాల తరలింపు నిర్వహణ పనులను సులభతరం చేస్తాయని ఉత్పాదకత లో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు . ఆధునికరణకు సింగరేణి సంస్థ నిరంతరం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవి . నరసింహారావు , ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు , డిజిఎం (ఐఈడి) యోహన్ , ఏఐటీయూసి సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్ ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ , రామవరం కార్పొరేటర్ కె. జమలయ్య. ఎస్.ఓ టు జీఎం ఎం. గోవిందరావు , (సిఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్ పర్సనల్ మేనేజర్ తిరుపతి , ఇన్‌చార్జ్ హెచ్ ఓ డి (సివిల్) కె. రాజారాం మేనేజర్ (ఐటిగ) శేష శ్రీ , డివైపిఎం హరీష్, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య , ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ సాగర్ అధికారులు, వైద్యాధికారులు, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడిచినా విద్యార్థులకు యూనిఫాంలు అందలేదు

-కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 20, తెలంగాణ పత్రిక




తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడిచినా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంలు అందకపోవడం రాష్ట్ర ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బాధ్యతను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు యూనిఫాంల కోసం ఎదురుచూస్తుండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.విద్యార్థులు ప్రతిరోజూ పాత యూనిఫాంలతోనే పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని, కొన్ని చోట్ల యూనిఫాంలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల అవసరాలపై ప్రభుత్వం కనీస శ్రద్ధ చూపకపోవడం దురదృష్టకరమన్నారు. యూనిఫాంల పంపిణీలో జరిగిన జాప్యానికి ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న యూనిఫాంలను వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందని, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని కంచర్ల రవి గౌడ్ అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న యూనిఫాంల పంపిణీ పూర్తి చేయకపోతే, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, బల్యాల ప్రవీణ్, వి. ఋషి కుమార్, జి. మహి చరణ్, టి. మణి చరణ్, బి. సిద్ధార్థ్, కె. శుశాంక్, వి. అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో హై టెన్షన్

-ఛలో అంకాపూర్ లో స్వల్ప ఉద్రిక్తత
-భారీగా పోలీసు బలగాల మోహరింపు

తెలంగాణ పత్రిక నిజామాబాద్ జులై 19:

ఆర్మూర్ మండలం అంకాపూర్ లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.ఎన్నికల సమయం లో ఆర్మూర్ నియోజక వర్గం నుండి పోటీచేసిన బీజేపీ అభ్యర్థి ఇచ్చిన మాట తప్పారని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది.దీంతో ఆర్మూర్ లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.ఇరు పక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా లో రాజకీయ పర్వం వేడెక్కింది.2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయం లో ఆర్మూర్ నియోజక వర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన పైడి రాకేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో భాగంగా పలు హామీలిచ్చారు. రూపాయికే వైద్యం,ప్రతి గ్రామం లో స్వంత నిధులతో పది గృహాల నిర్మాణం లాంటి హామీలిచ్చారు.దిన్ని ఆసరాగా చేసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే గా గెలుపొంది 30 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పిలుపునిచ్చారు.అందులోభాగంగా ఆర్మూర్ మండలం అంకాపూర్ లో భారీ పోలీస్ బలగాలను మోహరించారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నీ హౌస్ అరెస్ట్ చేశారు.బీజేపీ శ్రేణులు అక్కడికి చేరుకోవడం తో కొద్దిపాటి ఉద్రిక్తత వాతావరణం



నెలకొంది.పోలీసులు పలువురు బీజేపీ నేతలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎమ్మెల్యే నివాసం వద్ద బీజేపీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎవరిని అటు వైపు రాకుండా ఆంక్షలను అమలు చేశారు.ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నివాసం వద్ద భారీ పోలీస్ బలగాలను మోహరించారు.రోజంతా టెన్షన్ వాతావరణం ఏర్పడింది.అధికారం లో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు నాటకం ఆడుతున్నారని ఆరోపించారు.ఆరు గ్యారంటీలు,420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ లో మాములు సామాన్యులను విద్యకు దూరం చేసే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ యత్నిస్తుందని పేర్కొన్నారు.అందుకు నిదర్శనం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీ రియంబర్స్మెంట్ అందించక పోవడమేన్నారు.గత పది సంవత్సరాలు అధికారం లో ఉన్న కేసీఆర్,నేడు రేవంత్ రెడ్డి లు



వారి స్వార్థ ప్రయోజనాల కోసమే యత్నిస్తున్నారు తప్ప ప్రజల కోసం చేసింది తప్ప అని తెలిపారు.ప్రజల తరపున తన వంతు. బాధ్యతగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా అని పేర్కొన్నారు.30 నెలల పాలనలో ఆర్మూర్ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధుల చర్చకు సిద్ధమా అని సవాలు చేశారు.ఇటీవల ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఒక్క రోజు నిరహార దీక్షకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సైతం పునుకోగా పోలీసులు అడ్డుకున్నారు.దిన్ని కాంగ్రెస్ వర్గీయులు ఉనికి కోసం ఆరాటపడుతున్నారని ఎదురు సమాధానం ఇచ్చారు.వారం రోజుల వ్యవధిలో ఆర్మూర్,బాల్కొండ నియోజక వర్గాలలో ప్రతి పక్షం వర్సెస్ పాలక పక్షం అనే రీతిలో వ్యవహారం కొనసాగిస్తూ అధికార పక్షం నవ్వుల పాలవుతుంది.ఇచ్చిన హామీలను అమలు పరచాలని లేని పక్షం లో ప్రతి పక్షంగా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

# సమష్టిగా నిలబడి ఎల్-నినోను ఎదుర్కొందాం







-రైతులు,ప్రజల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం-అన్ని శాఖలు మిషన్ మోడ్‌లో పనిచేయాలి
-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి ఇల్లంబర్తి

తెలంగాణ పత్రిక జూలై 20 ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి :

ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో మిషన్ మోడ్‌లో పనిచేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి ఇల్లంబర్తి అధికారులను ఆదేశించారు.ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు,కంటింజెన్సీ ప్లాన్‌లను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవచ్చని ఆయన పేర్కొన్నారు.సోమవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్,నిర్మల్, కుమురం భీం-ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు,ప్రజాప్రతి నిధులు, మవివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఎల్-నినో సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక అధికారికి జిల్లా కలెక్టర్లు,అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ...ఎల్-నినో ప్రభావాన్ని వ్యవసాయ రంగానికే పరిమితం చేయకుండా తాగునీరు,సాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, ఆరోగ్యం,గ్రామీణాభివృద్ధి, ఉద్యానవనం, భూగర్భ జలాలు, ఇరిగేషన్ తదితర అన్ని రంగాలపై ప్రభావం చూపే పరిస్థితిగా భావించి శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామ గ్రామాన రైతులకు వర్షాభావ పరిస్థితులు, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని,కందులు, పెసర్లు,నువ్వులు, వేరుశనగ, చిరుధాన్యాలు, ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లాల వారీగా జలాశయాల నీటి నిల్వలు,భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి లభ్యత, సాగునీటి పరిస్థితులు, విద్యుత్ సరఫరా, పంటల స్థితిగతులను సమీక్షించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రజల్లో నీటి పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్,తాగునీరు, విద్యుత్,వైద్యం, భూగర్భ జలాలు, ఇరిగేషన్,మహిళా శిశు సంక్షేమం,కృషి విజ్ఞాన కేంద్రం తదితర శాఖలు తమ యాక్షన్ ప్లాన్‌లు, కంటింజెన్సీ ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుత అంచనాల ప్రకారం 40--45 శాతం వరకు వర్షపాత లోటు నమోదయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులు,ప్రజలను కాపాడుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రజాప్రతి నిధులు,అధికారులు,అన్ని శాఖల సిబ్బంది సమష్టిగా పనిచేస్తే ఎల్-నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగలమని ప్రత్యేక అధికారి అన్నారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫామ్ పాండ్ల ఏర్పాటుతో భూగర్భ జలాలను పెంచాలని సూచించారు.తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తూ,ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో సిల్టేషన్ తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు యూరియా బుకింగ్ యాప్‌లో నమోదు చేసుకుని అవసరమైన ఎరువులు పొందాలని సూచించారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ...భూగర్భ జలాల పరిరక్షణకు సమష్టి కృషి అవసరమన్నారు. రైతులు 8ఐ8ఐ2 మీటర్ల ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భద్రపరచాలని, జిల్లాలో పెద్దఎత్తున నీటి సంరక్షణ చర్యలు చేపడితే భవిష్యత్ తాగునీటి,సాగునీటి అవసరాలను తీర్చవచ్చని తెలిపారు. కంది వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను ప్రోత్సహించాలని సూచించారు. కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత మాట్లాడుతూ...ప్రస్తుత వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను చేరవేయాలని,అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని,అత్యవసర పరిస్థితులకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ... ప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తోందని, పత్తి సాగు దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులు కందులు,పెసర్లు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.నీటి నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపడతామని తెలిపారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ...తాగునీరు,సాగునీటి సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కడెం ప్రాజెక్టు నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,పైపులైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేసి నీటి వృథాను నివారించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల యాక్షన్ ప్లాన్‌లు,కంటింజెన్సీ ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎల్-నినో బుక్‌లెట్,తెలంగాణ జలసిరి పోస్టర్లను ప్రత్యేక అధికారి,కలెక్టర్ లు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్,నిర్మల్, మంచిర్యాల,ఆసిఫాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్ లు రాజేశ్వర్,ఆర్.ఎస్ చిత్రు,బి.వెంకటేశ్వర్లు, పి.చంద్రయ్య, యువరాజ్ మర్మట్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్,క్యాతన పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి,చెన్నూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పి.పద్మ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఎస్ఆర్ జూనియర్, కేఎల్ఆర్ కాలేజీల బస్సు డ్రైవర్లపై కేసులు

-మద్యం సేవించి వాహనాలు నడపవద్దు
-జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్..




భద్రాద్రి కొత్తగూడెం, క్రైం ,జూలై 20 ( తెలంగాణ పత్రిక)

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈరోజు నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఎస్ఆర్ జూనియర్ కాలేజీ మరియు కేఎల్ఆర్ కాలేజీ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. జిల్లా డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో డ్రైవర్లకు శ్వాస పరీక్ష (బ్రెత్ అనలైజర్ టెస్ట్) నిర్వహించగా, మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులను తరలించే బస్సు డ్రైవర్లు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జిల్లావ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. నిజంగా ఈరోజు ఎస్ఆర్ జూనియర్ కాలేజీ మరియు కేఎల్ఆర్ కాలేజీ డ్రైవర్లు ఇద్దరూ పట్టుబడినట్లు అధికారిక సమాచారం ఉంటే ఈ వార్త సరైనది. అధికారికంగా ఒక కాలేజీ డ్రైవర్ మాత్రమే నిర్ధారించబడితే, మరో కాలేజీ పేరును చేర్చడం నివారించడం మంచిది.

## కరుణించు వరుణదేవా.. కప్ప చావిడితో గ్రామస్తుల వేడుక

-వానల కోసం గ్రామమంతా ఒక్కటైంది..
-యశ్వంతరావుపేట్‌లో వినూత్న కార్యక్రమం



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 20 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల పరిధిలోనియశ్వంతరావుపేట్ గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుకుంటూ గ్రామస్తులు సోమవారం సంప్రదాయ పద్ధతిలో కప్ప చావిడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి, వరుణదేవుడు కరుణించి మంచి వర్షాలు కురిపించాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. గ్రామ సర్పంచ్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పుళ్ల నడుమ కప్ప చావిడిని ఏర్పాటు చేసి, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంప్రదాయ ఆచారాల ప్రకారం కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు నీళ్లు పోసి హారతులు ఇవ్వగా, గ్రామస్తులు వరుణదేవుడిని ప్రార్థిస్తూ వర్షాలు కురవాలని వేడుకున్నారు. గ్రామ పెద్దల మాట ప్రకారం, పూర్వం నుంచి వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ సంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ ఏడాది కూడా ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతులు, గ్రామ ప్రజలంతా కలిసి ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రస్తుతం సాగు పనులు ప్రారంభమైనప్పటికీ తగినంత వర్షపాతం లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు సమృద్ధిగా పండాలని, చెరువులు, కుంటలు నిండాలని, గ్రామానికి మంచి వర్షాలు కురవాలని గ్రామస్తులు వరుణదేవుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఐక్యత, భక్తి, సంప్రదాయానికి ప్రతీకగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



# ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో ఉత్తమం



-ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు

-ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష

-పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు

తెలంగాణ పత్రిక నిజామాబాద్, జూలై 20 :

సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి, నగర మేయర్ కే.ఉమారాణి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యు.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల, పోచారం, సింగీతం, కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ – సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాత్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. రైతు బాగుంటేనే సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుంటారని, అందుకే ప్రస్తుత పరిస్థితులను రైతులు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా వారికి అధికార యంత్రాంగం యావత్తు తోడ్పాటును అందిస్తూ అండగా నిలిచేలా ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నత స్థాయిలో సమీక్షలు ఏర్పాటు చేయించిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిరక్షిస్తూ, తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. తీగజాతి, పందిరి కూరగాయల సాగుకు, పాడి పెంపకానికి ప్రభుత్వం నుండి రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ పంటలను కోతులు, అడవి పందులు వంటి వాటి బెడద నుండి కాపాడుకునేందుకు వీలుగా సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడీ అందించేలా చొరవ చూపుతామని అన్నారు. కోతులు, అటవీ జంతువులు జనావాసాలలోకి రాకుండా అటవీ ప్రాంతాల్లో విరివిగా పండ్ల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉమ్మడి జిల్లాలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, చుక్క నీరు కూడా వృథా కాకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులు కొత్త కాకపోయినప్పటికీ, దాని ప్రభావం బారి నుండి రైతులను, ప్రజలను కాపాడేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటికే 45 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉన్నందున ప్రతీకూల పరిస్తుతులను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు. ప్రస్తుత తరుణంలో పంటల వైవిధ్యం పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హితవు పలికారు. పరిస్థితులకు అనుగుణంగా పంట విధానాలలో మార్పులు చేయాలని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, కూరగాయలు, ఆరుతడి పంటల సాగు చేపడితే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇదివరకటి తరహాలో ఉమ్మడి జిల్లాలో చెరకు పంటను ప్రోత్సహించే దిశగా, ఎన్.సీ.ఎస్.ఎఫ్ ఇతర చక్కర పరిశ్రమల పునరుద్ధరణ విషయమై దృష్టిని కేంద్రీకరిస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తుగానే అప్రమత్తమై ప్రత్యామ్నాయ కార్యాచరణను చేపడితే చాలా వరకు విపత్తు ద్వారా చేకూరే నష్టం నుండి బయటపడగల్గుతామని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ అమలుకై విస్తృత స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. వర్షాభావం వల్ల నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఆదర్శ రైతులు ఉన్నారని, ప్రతీకూల పరిస్థితులను ఎదుర్కోవడంలోనూ వారు సమర్ధులేనని అన్నారు. ఇప్పటికే 72 శాతం విస్తీర్ణంలో పంటలు విత్తుకున్నారని, అయితే మిగితా 28 శాతం విస్తీర్ణంలో ఆరుతడి పంటలు వేయాలని హితవు పలికారు. ఈ మేరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించడమే కాకుండా, దానిని పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు సోక్ పిట్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెద్ద ఎత్తున నిర్మించేలా చూడాలన్నారు. నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశామని అన్నారు. పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వనరులతో అధిక ఆదాయాన్ని అందించే పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రతీకూల పరిస్థితుల నేపథ్యంలో ఉద్యానవన పంటల సాగు వైపు దృష్టిని కేంద్రీకరిస్తే ఎంతో ప్రయోజనమని అన్నారు. కూరగాయలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుకు ముందుకు రావాలని రైతులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ నీటి వసతి, సులభమైన యాజమాన్య పద్ధతులతో దీర్ఘకాలం పాటు అధిక మొత్తం ఆదాయం పొందవచ్చని సూచించారు. అంతర పంటలను సాగు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున రాయితీ అందిస్తోందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, టి.లక్ష్మీకాంత్ రావు, పైడి రాకేశ్ రెడ్డిలు మాట్లాడుతూ, తమ నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. రైతులకు ఫసల్ బీమా వర్తించేలా చూడాలని, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన ఆవశ్యకతపై తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు వి.భుజంగరావు, వెక్టర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు

- కలెక్టర్ చిత్రా మిత్రా.



తెలంగాణ పత్రిక జూలై 20 కరీంనగర్ :

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రమిశ్రా.. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 313 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 100 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజులకు పైబడి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులు, సీఎం ఆఫీస్, ట్విట్టర్లో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను లాగిన్ లో అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు.

## అక్రమ కట్టడంపై ప్రజావాణి లో వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు



జగిత్యాల పట్టణం ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 20

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నూక పెల్లి డబల్ బెడ్ రూమ్ లలో అక్రమంగా నిర్మించిన మజీద్ వెంటనే తొలగించాలని ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ డబల్ బెడ్రూంలో అక్రమంగా భూమిని కబ్జా చేసి నిర్మించిన మజీద్ ని వెంటనే కూల్చకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అందరం కలిసి దాన్ని కూల్చివేస్తామని హెచ్చరించారు.హిందువులు ఎక్కడైనా చిన్న విగ్రహాలు,చిన్న దేవతా మూర్తుల్ని గాని ప్రతిష్టాపించగానే వాటిని తొలగించడానికి ముందుండే ఈ ప్రభుత్వం,ఒక వర్గానికి కొమ్ముకాస్తూ ఇప్పటివరకు రెండుసార్లు ప్రజావాణిలో కలెక్టర్ కి మెమోరండం ఇచ్చినా కూడా దాన్ని కూల్చకుండా అధికారులు ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సి పెల్లి రవీందర్,లింగంపేట శ్రీనివాస్,ఆన్ కార్ సుధాకర్, బోయిని పద్మాకర్ రావు,చీటీ శేఖర్రావు,ఠాకూర్ కిషోర్ సింగ్, బలేటి శీను,బిక్షపతి,మాడిశెట్టి మల్లేశం,నాగరాజు,ప్రమోద్, మామిడి శేఖర్,వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-175 దరఖాస్తుల రాక



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 20, తెలంగాణ పత్రిక

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 175 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాల్లోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కి 6, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 4 ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం





**-చేసిన జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్**
**-అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు కావాలి**
**- ఆగస్టు 3లోగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలని సూచన**

తెలంగాణ పత్రిక జులై 20 నాగర్ కర్నూల్ :

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండలం వట్టెం గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని పరిశీలించిన ఆయన, అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఓటరికి ఈ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించాలని, ఆగస్టు 3వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని వారి వివరాలు ఓటర్ల జాబితాలో నమోదు కాకపోవచ్చనే విషయాన్ని ప్రతి ఓటరికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా నమోదు ప్రక్రియకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు డిజిటలైజేషన్ ప్రక్రియలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, అనర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగకుండా చూడడంతో పాటు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటరు నమోదు (డూప్లికేట్ నమోదు) జరగకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందేలా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ ఆర్డీవో అర్చన, బిజినపల్లి తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో, బీఎల్‌వోలు, డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్న అధికారులు తదితరులు ఉన్నారు.

# కొడంగల్ లో సీఎం పర్యటన నేపథ్యంలో అలర్ట్ అయిన అధికారులు

**-విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు కలెక్టర్ దీపక్ తీవారి**

తెలంగాణ పత్రిక కొడంగల్ జులై 20:-



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఒక్కసారిగా హై అలర్ట్ అయింది.కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేట్ గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్' పనులను సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు.ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహరా కలిసి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు.పర్యటన స్థలాలు భద్రతా ఏర్పాట్లను అంగుళం అంగుళం జల్లెడ పడుతూ అధికారులకు దిశానిర్దేశం చేశారు.కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడ) పరిధిలో జరుగుతున్న వివిధ ప్రగతి పనులను ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షించనున్నారని ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉన్నా సహించేది లేదని అధికారులు హెచ్చరించారు.ముఖ్యంగా హెలిప్యాడ్ నిర్మాణం ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మొత్తం 9 బ్లాక్‌లలో పటిష్టమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.సీఎం సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడొద్దని ఎస్పీ స్నేహ మెహరా పోలీస్ అధికారులను ఆదేశించారు.పర్యటనను అత్యంత విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు 24 గంటలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎస్పీ స్పష్టం చేశారు.ఈ భద్రతా ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా డీఎస్పీ శ్రీనివాస్ కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హెల్త్ సెంటర్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి బిఆర్ఎస్ నాయకులు

తెలంగాణ పత్రిక జూలై 20 పానగల్ :



పాన్ గల్ మండలం చింతకుంట గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు ప్రస్తుతం బేస్ మెట్ స్థాయిలో నిర్మాణం కొనసాగుతుంది, అయితే ఆ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్న సమాచారంతో పాన్ గల్ మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు అక్కల తిలకేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చింతకుంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు అందరూ వెళ్లి పరిశీలించగా బేస్ మెట్ పై భాగంలో వేసిన సిమెంట్ మాల్ ఏదైతే వేసారో అందులో అసలు సిమెంట్ చాలా తక్కువ ప్రమాణంలో వాడుతూ ఇసుక ఎక్కువ మోతాదులో కలిపి సిమెంట్ చేశారు, మొత్తం ఇసుకనే కనిపిస్తుంది తప్ప సిమెంట్ వాడుక చాలా తక్కువ మోతాదులో ఉన్నట్లు గమనించగా నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు అని తేలిపోయింది. ప్రజల ఆరోగ్య సేవల కోసం నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, నాసిరకం పనులు లేదా నాణ్యతలో రాజీ ఉండకూడదు. హెల్త్ సెంటర్ వంటి కీలక భవనం నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. ఈ నేపథ్యంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు వెంటనే నిర్మాణ స్థలాన్ని సందర్శించి, నిర్మాణ నాణ్యతపై సమగ్రంగా పరిశీలన జరపాలి. అవసరమైతే నిర్మాణ సామగ్రి మరియు పనుల నాణ్యతపై పరీక్షలు నిర్వహించి, లోపాలని గుర్తించి గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే మిగిలిన నిర్మాణ పనులు పూర్తిగా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా పర్యవేక్షించాలి.ప్రజల పన్నుల ధనంతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కాబట్టి సంబంధిత అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో గ్రామ సర్పంచు కోట్ల రాములు, ఉపసర్పంచు పుట్టపాకుల మద్దిలేటి, మాజీ సర్పంచు కృష్ణ యాదవ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు అన్నె పరుశరామ్, వార్డు సభ్యులు గుడిసె బాలయ్య, నాయకులు రొడ్డోళ్ల సాయిలు, కరుణాకర్ గౌడ్, సింగోటం నాయుడు, ఎస్.ఆంజనేయులు తదితరులు పరిశీలించిన వారిలో ఉన్నారు.

# మృతి చెందిన హోంగార్డుల కుటుంబలకు ఆర్థిక సహాయం

**-ప్రతి ఒక్కరు హెల్త్ ఇన్సూరెన్స్ టర్మ్ పాలసీలు తీసుకోవాలి**
**-జిల్లా ఎస్పీ .డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్**
**-హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన ఎస్పీ**

తెలంగాణ పత్రిక జులై 20 నాగర్ కర్నూల్:





విధుల్లో మృతి చెందిన హోంగార్డుల యొక్క కుటుంబలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ .డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ చెప్పారు.సోమవారం జిల్లా సాయుధ సిబ్బంది, హోంగార్డ్ లు తమ వంతుగా జమ చేసిన 1,94,000 /- రూపాయలను 1.ఊర్కొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యం తో మృతి చెందిన హోంగార్డ్ బాలయ్య కుటుంబానికి 100000/- రూపాయలు. 2.కోడెర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తు చనిపోయిన బయన్న కుటుంబానికి 94000 రూపాయలు, జిల్లా పోలీస్ వెల్ఫేర్ నుంచి కూడా రూ. 20000/- రూపాయలను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్త్ ఇన్సూరెన్స్ టర్మ్ పాలసీలు తీసుకోవాలని వీటి ద్వారా కుటుంబం ఆర్థికంగా నష్టపోకుండా, మనం మరణించిన కూడా వారికి చేయూత,సహాయంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాఘవరావు, ఆర్ఎస్ఐ ప్రశాంత్, శివాజీ, గౌష్ పాషా,హోంగార్డు ఇంచార్జ ఏ ఆర్ ,హెచ్ సి. వెంకటనారాయణ,హోంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జమ్ములు తోపాటు వారి యొక్క టీం పాల్గొనడం జరిగినది.

## బోర్డు ఉందయ్యా.. 'క్రీడా ప్రాంగణం' ఏదయ్యా

**-పట్టించుకోని స్థానిక పాలకవర్గం, అధికారులు**
**-క్రీడా ప్రాంగణాన్ని పునరుద్ధరించాలని గ్రామస్తుల విన్నపం**

ఆత్మకూరు జులై 20 తెలంగాణ పత్రిక :




గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు, యువతకు ఆటపాటలపై ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన 'క్రీడా ప్రాంగణాలు' నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారుతున్నాయి. హౌజ్ బుజుర్గ్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం పరిస్థితి ప్రస్తుతం అందుకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఇక్కడ నామమాత్రంగా 'తెలంగాణ క్రీడా ప్రాంగణం' బోర్డు తప్ప, పిల్లలు ఆడుకోవడానికి కనీస స్థలం కూడా లేకపోవడం గమనార్హం. క్రీడా ప్రాంగణానికి కేటాయించిన అరకొర స్థలాన్ని కూడా అధికారులు, స్థానిక పాలకవర్గం గాలికి వదిలేశారు. సరైన పర్యవేక్షణ, నిర్వహణ లేకపోవడంతో ఆ ప్రాంతమంతా పిచ్చిమొక్కలు, దట్టమైన కంపచెట్లతో నిండిపోయింది. ప్రస్తుతం ఆ స్థలం విషపూరితమైన పాములు, క్రిమికీటకాలకు స్థావరంగా మారింది. దీంతో ఆ వైపు వెళ్లడానికే గ్రామంలోని పిల్లలు భయపడుతున్నారు. గత ప్రభుత్వం లో అధికారులు, పాలకవర్గం రూపాయల ప్రజాధనంతో బోర్డులు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలను, ముళ్లకంపలను వెంటనే తొలగించి, చుట్టూ రక్షణ గోడ నిర్మించాలని కోరుతున్నారు. మైదానాన్ని క్రీడలకు అనుకూలంగా తీర్చిదిద్దితే పిల్లలకు ఆడుకోవడానికి, సాయంత్రం వేళల్లో పెద్దలు సేదతీరడానికి, కాలక్షేపం చేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హౌజ్ బుజుర్గ్ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భద్రకాళి అమ్మ వారి ఆలయంలో ఆంక్షలు

**-ఆలయ ప్రాంగణంలో రీల్స్ నిషేధం..**
**-సంప్రదాయ దుస్తులతో మాత్రమే దర్శనము**



వరంగల్, జులై 20 తెలంగాణ పత్రిక:

వరంగల్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఇన్స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ వీడియోల చిత్రీకరణపై పూర్తి స్థాయిలో నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు దేవస్థానంలో ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశారు. ఆలయ పవిత్రతను, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడటంతో పాటు ఇతర భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికే ఈ నిబంధనలు తెచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు ఆలయానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా సాంప్రదాయ దుస్తులు మాత్రమే ధరించాలని సూచించారు. భక్తులందరూ ఈ నిబంధనలను పాటించి, ఆలయ మర్యాదలను కాపాడటంలో సహకరించాలని భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, స్పెషల్ కమిషనర్ సునీత విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వీడియోల కోసం ఆలయ ప్రాంగణాన్ని ఉపయోగించవద్దని ఆమె స్పష్టం చేశారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



కోటగిరి తెలంగాణ పత్రిక జులై 20.

పోతంగల్ గ్రామానికి చెందిన పల్లె సంతోష్ ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 16 ఎఫ్ హెచ్ 2416, మేత్రి సాయి ట్రాక్టర్ నంబర్ టీఎస్ 16 ఎఫ్.కె 2811 నెంబర్లు గల యాజమాన్యాల ఆదేశాల ప్రకారం పోతంగల్ మంజీరా నది నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా తరలిస్తుండగా ఆ ట్రాక్టర్లను చెక్పోస్ట్ వద్ద పట్టుకొని రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించి వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై జి .శ్రీనివాస్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ డ్రైవర్లకు యజమానులకు ఆయన హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ప్రజావాణిలో 121 అర్జీలు స్వీకరణ

-ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ విక్టర్



తెలంగాణ పత్రిక కామారెడ్డి ప్రతినిధి

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని నిర్లక్ష్యం చేయకుండా నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 121 దరఖాస్తులను అదనపు కలెక్టర్ విక్టర్ స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో పాండు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసులు



తెలంగాణ పత్రిక జులై 20 కామారెడ్డి ప్రతినిధి

బ్యాంక్ ఆఫ్ బరోడా 119వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు సైబర్ మోసాలపై జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, సైబర్ మోసాలకు గురైన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని, బ్యాంకు అధికారులు గానీ, పోలీసులు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ (ఋూ) అడగరని, కాబట్టి తమ వ్యక్తిగత వివరాలు, ఓటీపీలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, శేషరావు, పోలీస్ కానిస్టేబుల్ సాయిలు పాటలు, సందేశాల రూపంలో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రాజేందర్, బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ సిబ్బంది, అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ వైఫల్యం.. పేట్రేగిపోతున్న గుండాలు

-బాలసముద్రంలో మరో వ్యక్తిపై కర్రలతో దాడి చేసిన గుండాలు
-పోలీసుల వైఖరి పై మండిపడుతున్న నగర ప్రజలు.

వరంగల్, జులై 20 తెలంగాణ పత్రిక:

గ్రేటర్ వరంగల్ పరిధిలో రౌడీలు, గుండాలు, భూకబ్జాదారులు పేట్రేగిపోతున్నారు.. వీరి వల్ల సామాన్య ప్రజలు భయంతో వణికిపోతున్నారు. కొందరి అండదండలు రౌడీలకు భూకబ్జాదారులకు ఉండడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.. నగరంలో జరిగిన రెండు ఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏనుమాముల మార్కెట్ పరిధిలో రౌడీ షీటర్ పత్తి కుమార్ కాంగ్రెస్ కార్యకర్త అడుప మహేష్ పై పెట్రోల్ పోసి నిప్పంటించారు దీంతో ఆయన 80 శాతం కాలిన గాయాలతో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతు కొదిసేపటి క్రితం మృతి చెందారు అని సమాచారం మరో ఘటనలో హనుమకొండ బాలసముద్రంలోని శ్రీనివాస కాలనీలో ప్రభుత్వ భూములను ఆక్రమించే ఒక కుటుంబం మరో వ్యక్తిపై అత్యంత భయానక పరిస్థితుల్లో కర్రలు రాళ్లతో విచక్షణ రహితంగా కొట్టారు ఆ ఘటన సిసి ఫుటేజీలో రికార్డు కావడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు 15 రోజుల క్రితమే ఆ వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికిని పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు నేరుగా ఈ దాడికి పాల్పడ్డారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు సమాజానికి చీడపురుగుల తయారైన ఇటువంటి వ్యక్తుల పట్ల పోలీసులు మెతక వైఖరి ప్రదర్శించడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. నూతన పోలీస్ కమిషనర్ గా వచ్చిన శ్వేతా రెడ్డి ఇప్పటికైనా శాంతిభద్రతలు గాడితపడం పై దృష్టి సారించాలని నగరంలోని ప్రముఖులు సూచిస్తున్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు పతకాల ప్రదానోత్సవం

-పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెలంగాణ పత్రిక జూలై 20 యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మున్సిపాలిటీలోని మీటింగ్ హాల్‌లో కల్పన ఫౌండేషన్ -- త్రివేణి సాహితి సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి పద్మశ్రీ గజం అంజయ్య ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 32 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు వెండి, కాంస్య పతకాలను వారు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే





అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతిభలో ఏమాత్రం వెనుకబడి లేరని, పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తున్న కల్పన ఫౌండేషన్, త్రివేణి సాహితి సంఘం నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేష్ , వైస్ ఛైర్పర్సన్ కొయ్యడ రజిని--శ్రీనివాస్, తడక యాదగిరి , పట్నం కృష్ణ కుమార్ , తడక లావణ్య , మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, కల్పన ఫౌండేషన్ -- త్రివేణి సాహితి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గ పదవీ బాధ్యతల స్వీకరణ

-పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెలంగాణ పత్రిక జూలై 20 భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణంలోని బాలాజీ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గ పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు కార్యక్రమానికి ముందు పట్టణంలోని తెలంగాణ ఉద్యమ ప్రముఖుడు, పద్మశ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన భారత



లవకుమార్ తో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పోచంపల్లి చేనేతకు ప్రపంచవ్యాప్తంగా విశిష్టమైన గుర్తింపు ఉందని, ఈ ఖ్యాతిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత పరిశ్రమ అభివృద్ధి, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. చేనేత రంగం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్న ఆయన, నూతన కార్యవర్గం చేనేత కార్మికుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. పోచంపల్లి చేనేత ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో మరింత విస్తరించేందుకు ప్రభుత్వం, చేనేత కార్మికులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణ, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, చేనేత కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సహకార సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ విధానాన్ని రద్దు చేయాలి

-ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్..

తెలంగాణ పత్రిక జూలై 20 భువనగిరి

3 నెలల రేషన్ బియ్యం పంపిణీ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని యధావిధిగా కొనసాగించి, ప్రతి నెల 1వ తేదీన హమాలీ బిల్లులు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీస్ యూనియన్, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం ప్రజావాణిలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి మరియు సివిల్ సప్లై డిఎం హరికృష్ణకు వేరువేరుగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ హమాలీలు కూడా మనుషులే కానీ యంత్రాలు కాదని 3 నెలల బియ్యన్ని ఒకటే నెల ఎలా దిగుమతి చేస్తారని ఆయన ప్రశ్నించారు... 3 నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ విధానం వల్ల హమాలీ కార్మికులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ




విధానంతో హమాలీలకు ప్రతి నెల పని లేక ఉపాధి దెబ్బతింటోందని, ఆదాయం తగ్గి కుటుంబాల జీవనం కష్టమవుతోందన్నారు. అలాగే ఒకేసారి భారీ మొత్తంలో బియ్యం నిల్వ చేయాల్సి రావడం వల్ల రేషన్ దుకాణాల్లో స్థలాభావం ఏర్పడుతోందని, వర్షాకాలంలో బియ్యం తడవడం, నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మూడు నెలల బియ్యాన్ని ఇంట్లో నిల్వ చేసుకునేందుకు పేద కుటుంబాలకు తగిన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే మూడు నెలలకు ఒకసారి రేషన్ బియ్యం పంపిణీ విధానాన్ని రద్దు చేసి, గతంలో అమలులో ఉన్నట్లుగా ప్రతి నెలా రేషన్ బియ్యం పంపిణీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి నెల 1వ తేదీన సివిల్ సప్లై హమాలీల బిల్లులను చెల్లించాలని, జిల్లాలోని భువనగిరి, చౌటుప్పల్ కేంద్రాల్లో ప్రభుత్వ సొంత సివిల్ సప్లై గోడౌన్లను నిర్మించాలని, పెంచిన కూలీ రేట్ల జిఓ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవంతుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జంగ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పాపగళ్ల శంకరయ్య, సహాయ కార్యదర్శి పురుగుల రవి, కోశాధికారి గౌరిగే శంకరయ్య, నాయకులు పిన్నం జగన్, మడుగుల స్వామి, కొట్టూరి శ్రీను, బోదల యాదయ్య, స్వామి, మైసమ్మ, గణేష్, కిష్టయ్య, సైదులు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాసీంపేటలో ఘనంగా బేతెస్థ మినిస్ట్రీస్ 19వ వార్షికోత్సవ వేడుకలు

-ప్రత్యేక ప్రార్థనలు, దేవుని వాక్య బోధన, ప్రేమ విందుతో ఆధ్యాత్మిక ఉత్సాహం

తెలంగాణ పత్రిక జులై 20,సూర్యాపేట :

సూర్యాపేట పట్టణంలోని ఖాసీంపేట 4వ వార్డులో బేతెస్థ మినిస్ట్రీస్ 19వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ మరియు రెవ. దుర్గం కరుణ శ్రీ (హెప్సిబా) ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథి, ముఖ్య ప్రసంగికుడిగా పాస్టర్ డా. అబ్రాహాము జార్జ్ వెన్మాని (కేరళ) హాజరై దేవుని వాక్యాన్ని బోధించారు. ఆయన సందేశాన్ని పాస్టర్ వై. యేసురత్నం (నల్గొండ) తెలుగులో తర్జుమా చేశారు. కార్యక్రమానికి హాజరైన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సందేశాలను ఆసక్తిగా ఆలకించారు. అనంతరం సుమారు వెయ్యి మంది భక్తులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్, రెవ. కరుణ శ్రీ (హెప్సిబా) మాట్లాడుతూ, ఎన్నో కష్టాలు, పరీక్షల మధ్య దేవుని కృపతో బేతెస్థ మినిస్ట్రీస్ 19 సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసిందని, ఈ సేవా ప్రయాణంలో ప్రతి అడుగులోనూ అండగా







నిలిచిన యేసుక్రీస్తుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ గడ్డం డేవిడ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. ఏర్పుల క్రీస్తోఫర్, పాస్టర్ ఎం. రూబెన్, టి. కిరణ్ బాబు, పాస్టర్ కొండేటి లాజర్, ఎం. క్రీస్తోఫర్, పాతకోటి దేవదానం, స్థల దాతలు పాస్టర్ సిరపంగి జార్జి, సిరపంగి ప్రకాశం, బోనగిరి స్టిఫెన్, కొమ్ము హోసన్నా తదితరులు పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



# ఆకారపు సుదర్శన్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుండాలి

తెలంగాణ పత్రిక జులై 20,సూర్యాపేట:

ఆకారపు సుదర్శన్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుండాలని టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి బయ్య నారాయణ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆకారపు సుదర్శన్ విగ్రహానికి ఆయన కుమారుడు, తుంగతుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆకారపు రమేష్ కుమార్ తో కలిసి 16వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళిత కుటుంబంలో జన్మించిన ఆకారపు సుదర్శన్ తన సేవా తత్పరత, ప్రజా సంక్షేమ దృక్పథంతో విశిష్ట గుర్తింపు పొందారని కొనియాడారు. మారుమూల ప్రాంతం నుంచి ఎదిగి ప్రజల సమస్యల పరిష్కారం,



అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన చొరవ నేటికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆకారపు సుదర్శన్ తొలుత సోషలిస్టు భావజాలంతో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని, అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో పనిచేశారని, తర్వాత తెలుగుదేశం పార్టీ తరపున 1989, 1994 ఎన్నికల్లో సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారని గుర్తు చేశారు. 1997 నుంచి 1999 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) ఛైర్మన్‌గా, 2002 నుంచి 2008 వరకు రాజ్యసభ సభ్యుడిగా సేవలందిస్తూ పలు పార్లమెంటరీ కమిటీల్లో సభ్యుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి నిస్వార్థంగా పనిచేసిన నాయకులు ఎప్పటికీ ప్రజల మదిలో నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ మాజీ ఇన్ చార్జి నాతల రాంరెడ్డి,చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వెంకన్న, సూర్యాపేట రూరల్ అధ్యక్షుడు నకిరేకంటి ఉపేందర్, పెను పహాడ్ మండలం పార్టీ అధ్యక్షుడు శెట్టిపల్లి సైదులు, గోవింద చారి, కృష్ణ, ఏర్పుల లింగయ్య, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# లోపభూయిష్టంగా గాంధీనగర్ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల

-తెలంగాణ రక్షణ సేన నాయకులు డా.బోడ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో ఆందోళన

తెలంగాణ పత్రిక జులై 19 మహబూబాబాద్:

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గాంధీనగర్ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో నెల రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ తెలంగాణ రక్షణ సేన నాయకులు డా.బోడ అనిల్ నాయక్ తో పాటు అతని అనుచరులు పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ,గత నెల రోజులుగా పాఠశాలలో తాగునీరు సక్రమంగా అందడం లేదని,వాష్‌రూమ్‌లలో కూడా నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. పలుమార్లు పాఠశాల యాజమాన్యం దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని,సమస్యను పరిష్కరించాల్సిన ప్రిన్సిపాల్ తమను పట్టించుకోకుండా దూషించారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన నాయకులు అనిల్ నాయక్ మాట్లాడుతూ,గిరిజన విద్యార్థినులు చదువుకునే గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు కూడా కల్పించకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. తాగునీరు,పారిశుద్ధ్య సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థినుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రిన్సిపాల్ వారిపట్ల అనుచితంగా ప్రవర్తించడం,వారి ఆవేదనను పట్టించుకోకపోవడం ఖండనీయమని పేర్కొన్నారు. పాఠశాలలో దెబ్బతిన్న నీటి పంపును వెంటనే మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, గిరిజన విద్యార్థినులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేకుంటే విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అలాగే,స్థానిక ఎమ్మెల్యే,మంత్రి సీతక్క వెంటనే జోక్యం చేసుకుని సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థినుల సమస్యను అత్యవసరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు డిమాండ్ చేశారు. గురుకులాల్లో విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని,ఇలాంటి నిర్లక్ష్య ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు




తీసుకోవాలని వారు కోరారు.

# మహబూబ్‌నగర్ ప్రాజెక్టుల సాధనకు సమిష్టి కృషి అవసరం

-రాజ్యసభ సభ్యులు (ఎంపీ) మల్లు రవి

-బీడు భూముల సాగునీటి సమస్య పరిష్కారానికి అంతర్రాష్ట్ర సమన్వయం కీలకం

-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక జులై 19 మహబూబ్‌నగర్ బ్యూరో:

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీరందించేందుకు తనవంతు కృషి చేస్తానని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా బీడు భూముల సాగునీటి సమస్యలు,పెండింగ్ ప్రాజెక్టులపై రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ.. రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని,ప్రాజెక్టుల సాధన కోసం అన్ని స్థాయిల్లో కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రైతులను మోసం చేసి,పూర్తి కాకముందే పూర్తయ్యాయని ప్రచారం చేసిందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తే బీడు భూములు సస్యశ్యామలమవుతాయని అన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజా సంఘాలు, రైతులు కలిసి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా ఉన్నప్పటికీ ప్రస్తుతం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని,పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.30 వేల కోట్లకు పైగా అవసరమని తెలిపారు.కేవలం బడ్జెట్‌లో రూ.5--6 వేల కోట్లు



కేటాయించడం సరిపోదన్నారు.సమస్యలపై నిజాయితీగా చర్చిస్తేనే పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ వెనుకబాటుతనం, సాగునీటి సమస్యలే ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ప్రధాన కారణమని గుర్తుచేసిన ఆయన,ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు ప్రాంతానికి చెందినవారే కావడంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత ప్రభుత్వం ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందన్న ప్రచారం వాస్తవానికి విరుద్ధమని, ఉద్దండాపూర్ వద్ద పనుల పరిస్థితి ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు.ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి రైతులను భాగస్వాములను చేయాలని సూచించారు.కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల మధ్య సమన్వయం అత్యవసరమని,పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఎంత కీలకమో,తెలంగాణకు సాగునీటి ప్రాజెక్టులు అంతే ముఖ్యమని అన్నారు. ఇటీవల తుంగభద్ర డ్యామ్ కొత్త గేట్ల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై,కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో ఆర్డీఎస్ అంశంపై చర్చించడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత,మధుసూదన్ రెడ్డి, డీసీసీ నాయకులు,జేఏసీ ప్రతినిధులు,సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 192 వినతులు

-త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం

వరంగల్ కలెక్టరేట్ జులై 20 తెలంగాణ పత్రిక:

జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో ప్రజల నుంచి 192 దరఖాస్తులు స్వీక రించారు. రెవెన్యూ 51, హౌసింగ్ 65, మున్సిపాలి టీ 6, డీఆర్డీఓ 18, ఇతర



శాఖలకు 52 దరఖాస్తులు అందాయి. వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖ లు వెంటనే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించా లని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్వో విజయ లక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి మండలంలో పూజిత హోటల్ వద్ద చోరీ



తెలంగాణ పత్రిక జూలై 19 న్యూస్ డెస్క్:

ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళుతున్న బస్సు అల్పాహారం కోసం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం గోపాలయాపల్లి సమీపంలోని పూజిత హోటల్ వద్ద ఆగడంతో ప్రయాణికుడు ఆరే రవీందర్ రెడ్డి వద్ద ఉన్న క్యాష్ బ్యాక్ ఎత్తుకెళ్లిన దొంగలు.బ్యాగులో సుమారు పది లక్షల క్యాష్ ఉన్నట్లు సమాచారం. పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు.సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టిన నార్కెట్ పల్లి పోలీసులు.హోటల్ వద్ద గత కొద్దిరోజులుగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిపిన హోటల్ యజమాని.గతంలో కూడా ఇదే హోటల్ వద్ద పలుమార్లు ప్రయాణికుల నుంచి డబ్బులు ఎత్తుకెళ్లిన దొంగలు.బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్న పోలీసులు.

# యాదగిరిగుట్ట ఆలయంలో నేటి నుంచి వరుణ యాగం



తెలంగాణ పత్రిక జూలై 19 న్యూస్ డెస్క్:

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు వర్ష పాశుపత వరుణ యాగం నిర్వహించనున్నారు.దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రత్యేక యాగంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు,హోమాలు నిర్వహించనున్నారు.రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. ఈ యాగంలో పాల్గొనే భక్తుల కోసం దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. యాగం విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.యాగం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున తగిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

# అడవి పందిని వేటాడుతున్న ఎనిమిది మంది అరెస్ట్



తెలంగాణ పత్రిక జూలై 19 న్యూస్ డెస్క్:

వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని రామవరం శివారు పరిధిలో ఉచ్చులు,బోనులతో అడవి పందిని వేటాడేందుకు ప్రయత్నిస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అటవీ శాఖ,పోలీస్ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి వేట సామాగ్రితో పాటు,వారు ఘటనా స్థలానికి ఉపయోగించిన 3 మోటార్ బైక్‌లను అధికారులు స్వాధీనం చేసుకుని,వీరి బారి నుంచి ఒక అడవి పందిని సురక్షితంగా రక్షించారు. నేరస్థులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశామని,తదుపరి రిమాండ్ నిమిత్తం వారిని జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# హైకోర్టు తీర్పు అమలు చేసి ఆలయ భూములను స్వాధీనం చేసుకోవాలి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 20:

జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన సుమారు 14 ఎకరాల ప్రభుత్వ భూమిని హైకోర్టు ఆదేశాల మేరకు వెంటనే స్వాధీనం చేసుకోవాలని సీపీఐ నాయకులు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. తీర్పు వెలువడినప్పటికీ ఇప్పటివరకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ పరిధిలోని సుమారు 14 ఎకరాల ప్రభుత్వ భూమిని హైకోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సీపీఐ నాయకులు సోమవారం ప్రజావాణిలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, హైకోర్టు మే నెలలో ఆలయ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. దీంతో మిగిలిన భూములు కూడా ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ ఆస్తులను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేసి ఆలయ భూములను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకుడు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, బాబు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 20:



జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో 2022లో నమోదైన క్రైమ్ నంబర్ 613/2022 (ఎస్‌సీ నం.297/2023) హత్య కేసులో నిందితుడిగా ఉన్న భునేశ్వర్ సింగ్‌కు మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా రెండో అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి జి. భానుమతి సోమవారం తీర్పు వెలువరించారు. కోర్టు విచారణలో నిందితుడు హత్య (ఐపీసీ సెక్షన్ 302), నిప్పంటించడం ద్వారా ఆస్తి ధ్వంసం (సెక్షన్ 436), నేరానికి సంబంధించిన ఆధారాలను మాయం చేయడం (సెక్షన్ 201) చేసినట్లు రుజువుకావడంతో ఆయా సెక్షన్ల కింద శిక్షలు విధించింది. సెక్షన్ 302 కింద యావజ్జీవ కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించింది. సెక్షన్ 436 కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.500 జరిమానా, జరిమానా చెల్లించకపోతే ఒక నెల సాధారణ కారాగార శిక్ష విధించింది. అలాగే సెక్షన్ 201 కింద మూడు నెలల కఠిన కారాగార శిక్ష, రూ.500 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో నెల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. దోషిగా తేలిన భునేశ్వర్ సింగ్ (46) జార్ఖండ్ రాష్ట్రంలోని ధుమ్కా జిల్లా, మసంజోర్ పోలీస్ స్టేషన్ పరిధి పార్సిమ్లా గ్రామానికి చెందిన కూలీగా పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తును అప్పటి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కె. గౌతమ్, ఎ. హరీష్, ఇన్‌స్పెక్టర్ ఎం. పవన్ నిర్వహించగా, ప్రస్తుత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. రవికుమార్ పర్యవేక్షణలో విచారణ పూర్తయింది. ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. విజయ్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేసు విచారణలో సమన్స్ సిబ్బంది, సీడీఓ, లియాజన్ అధికారులు కూడా సమన్వయంతో పనిచేసినట్లు పోలీసులు తెలిపారు.

## వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

-తరగతులకు రోజూ హాజరుకావాలి
-ప్రణాళిక ప్రకారం చదవాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 20, తెలంగాణ పత్రిక



విద్యార్థులు తరగతులకు రోజూ హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిచెన్ లోకి వెళ్లి పరిసరాలు, మెనూ చార్ట్ ప్రకారం భోజనం సిద్ధం చేశారా అని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు అందరూ రోజూ తరగతులకు హాజరు కావాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, గత ప్రశ్న పత్రాలు సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. రోజు తీరిక సమయంలో ఆటలు ఆడాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తినకముందు తిన్న తర్వాత చేతులు కడుక్కోవాలని తెలిపారు.

# సూరారం సీఐగా బాధ్యతలు చేపట్టిన బాలరాజుకు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 20:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన కె. బాలరాజును బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిష్పక్షిక సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కె. బాలరాజు గతంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేసిన సమయంలో తన కర్తవ్య నిర్వహణలో సమర్థతను చాటుకున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో విశేష కృషి చేశారని కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజల సమస్యలను ఓర్పుతో విని, చట్టబద్ధంగా, నిష్పక్షికంగా పరిష్కరించే అధికారిగా మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్, పారదర్శక విధానాలు, వేగవంతమైన స్పందనతో ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న అధికారిగా బాలరాజు గుర్తింపు పొందారని తెలిపారు. సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయన మళ్లీ బాధ్యతలు చేపట్టడం స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు సంతోషకర విషయమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు మరింత పటిష్ఠం కావడంతో పాటు నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజలకు సత్వర న్యాయం, మెరుగైన పోలీసు సేవలు అందుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో గతంలో చూపిన సేవాభావంతోనే ముందుకు సాగాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జైశంకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం, శ్రీరాములు, మాధవులు తదితరులు పాల్గొని సీఐ కె. బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ చివరి విడత బిల్లులు వెంటనే విడుదల చేయాలి

-సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గురిజల శ్రీధర్ డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిన దళిత కుటుంబాలను సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గురిజల శ్రీధర్ పరామర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అనేక మంది పేద, దళిత, గిరిజన కుటుంబాలు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ, ఇప్పటివరకు మూడు విడతల బిల్లులు మాత్రమే విడుదల చేసి, చివరి విడత బిల్లులు మంజూరు చేయకపోవడం వల్ల నిర్మాణ పనులు అనేక గ్రామాల్లో మధ్యలోనే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత, గిరిజన కుటుంబాలు అప్పులు చేసి, వడ్డీకి డబ్బులు తెచ్చుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టారని, ప్రభుత్వం చివరి విడత బిల్లులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిర్మాణ సామగ్రి ధరలు పెరగడం, అప్పుల భారం అధికం కావడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దళితులు, గిరిజనులకు రూ.6 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని ఇప్పటికైనా నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెండింగ్‌లో ఉన్న చివరి విడత బిల్లులను వెంటనే విడుదల చేసి, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పెండింగ్‌లో ఉన్న చివరి విడత బిల్లులు వెంటనే విడుదల అయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోకుండా తక్షణమే నిధులు విడుదల చేయాలని సీపీఎం పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని గురిజల శ్రీధర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే బాధిత లబ్ధిదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ప్లేకార్డులతో నిరసన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రందపేపర్ లీకేజీ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, శాంతియుత నిరాహార దీక్ష చేస్తున్న వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ప్లేకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ము. శం. రమేష్ మాట్లాడుతూ, పేపర్ లీకేజీల కారణంగా దేశవ్యాప్తంగా సుమారు 28 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని, పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి తీవ్రమైన ఘటన జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షకు ప్రభుత్వం స్పందించకపోవడం, శాంతియుతంగా దీక్ష చేస్తున్న ఆయనను బలవంతంగా ఆస్పత్రికి తరలించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఉద్యమాలను అణిచివేసే ప్రయత్నాలు చేయడం తగదని పేర్కొన్నారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టే ఇటువంటి ఘటనలపై యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ, పట్టణ కార్యదర్శి వెలిగేటి రాజశేఖర్, నాయకులు రామంచ అశోక్, సుద్దాల సురేష్, సిరిమల్లె సత్యం, కోలా శ్రీనివాస్, ఆడెపు రజిత, బెజిగం సురేష్, గీత, బిక్షపతి, రాజా ఎల్లయ్య, కదారి శివ, దాసరి రూప, జాను, లక్ష్మి, బంక సుధీర్, రజిత, నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

# వేద సంస్కృతి పరిరక్షణకు వేములవాడ రాజన్న ఆలయం మరో ముందడుగు

-వేద పరీక్షలు, మూడు రోజుల వర్ణయాగానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆహ్వానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయంలో వేద విద్యా పరిరక్షణ, ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తూ జూలై 21 నుంచి జూలై 26, 2026 వరకు వేద పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు భీమేశ్వర సదన్ (మైత్రి గెస్ట్ హౌస్) సమీపంలో నిర్వహించబడనున్నాయి. దేశ నలుమూలల నుండి వివిధ ప్రాంతాల నుంచి వేద విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొని తమ వేదాధ్యయన ప్రతిభను ప్రదర్శించనున్నారు. వేద పారాయణం, మంత్రోచ్ఛారణ, స్వర శుద్ధి తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం అందించనున్నారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారి ఆదేశాల మేరకు జూలై 30, 2026 నుంచి ఆగస్టు 1, 2026 వరకు మూడు రోజుల పాటు "వర్ణయాగం"ను ఘనంగా నిర్వహించనున్నారు. వేదోక్త విధానంలో నిర్వహించే ఈ మహాయాగం ద్వారా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకాలంలో వర్షాలు కురవడం, పాడిపంటలు సమృద్ధిగా పండడం, దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. వర్ణయాగం వేద సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడే విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమంగా భావించబడుతోంది. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని ఆలయ అధికారులు ఈరోజు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఈవో నవీన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగుల మహేష్, ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు నమ్మిలికొండ ఉమేష్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు కలిసి కార్యక్రమాల వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ వేద పరీక్షలు మరియు వర్ణయాగం వంటి కార్యక్రమాలు వేద సంస్కృతి పరిరక్షణకు, యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడానికి, సమాజ శ్రేయస్సు కోసం సామూహిక ప్రార్థనలు నిర్వహించడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.

# డెంగీపై భారత్‌కు తొలి వ్యాక్సిన్.. 'క్యూడెంగా'కు ఆమోదం!

-భారత్‌లో తొలి డెంగీ వ్యాక్సిన్‌కు ఆమోదం
-నాలుగు రకాల డెంగీ వైరస్‌ల నుంచి రక్షణ
-మూడు నెలల వ్యవధిలో రెండు డోసులు
-ప్రయోగాల్లో ఆస్పత్రి చేరికలను 84 శాతం తగ్గించిన వైనం
-దేశీయ తయారీతో ధర తగ్గే అవకాశం



వర్షాకాలం మొదలైతే డెంగీ భయం వెంటాడటం మనకు కొత్త కాదు. ఏటా వేలాది మంది ఆసుపత్రుల పాలవుతుంటారు. అలాంటి డెంగీ నియంత్రణలో భారత్ కీలక ముందడుగు వేసింది. దేశంలో తొలి డెంగీ వ్యాక్సిన్‌గా జపాన్‌కు చెందిన టకెడా కంపెనీ రూపొందించిన 'క్యూడెంగా'కు 'కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఆమోదం తెలిపింది. దీంతో డెంగీ నివారణలో భారత్‌కు మరో కీలక ఆయుధం అందుబాటులోకి రానుంది. భారత్‌లో గత రెండు దశాబ్దాలుగా డెంగీ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. పట్టణీకరణ, వాతావరణ మార్పులు, దోమల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు, జనాభా పెరుగుదల ఇందుకు ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో దాదాపు మూడో వంతు భారత్‌లోనే ఉంటాయని అంచనా. ముఖ్యంగా వర్షాకాలం, ఆ తర్వాతి నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. క్యూడెంగా (టీఏకే-003)ను జపాన్‌కు చెందిన ఔషధ సంస్థ టకెడా అభివృద్ధి చేసింది. ఇది లైవ్ అటెన్యుయేటెడ్ టెట్రావాలెంట్ వ్యాక్సిన్. అంటే డెంగీ వైరస్‌లోని నాలుగు రకాలైన డెన్‌వీ-1, డెన్‌వీ-2, డెన్‌వీ-3, డెన్‌వీ-4పై రోగనిరోధక శక్తిని పెంచేలా రూపొందించారు. ఈ వ్యాక్సిన్‌ను మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా ఇస్తారు. చర్మం కింద ఇంజెక్షన్ రూపంలో వేస్తారు. డెంగీ అధికంగా ఉన్న దేశాల్లో సమగ్ర నియంత్రణ వ్యూహంలో భాగంగా దీన్ని వినియోగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఇప్పటికే సూచించింది. ఈ వ్యాక్సిన్‌కు మరో ప్రత్యేకత కూడా ఉంది. గతంలో అందుబాటులో ఉన్న డెంగ్‌వాక్సియా వ్యాక్సిన్ తీసుకునే ముందు వ్యక్తికి ఇప్పటికే డెంగీ సోకిందో లేదో రక్త పరీక్ష చేయాల్సి వచ్చేది. అలాంటి అవసరం క్యూడెంగాకు లేదు. డెంగీ వచ్చినా, రాకపోయినా ఈ వ్యాక్సిన్ ఇవ్వొచ్చు. దీంతో సామూహిక టీకా కార్యక్రమాలను సులభంగా నిర్వహించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్, బ్రిటన్, బ్రెజిల్, ఇండోనేషియా, అర్జెంటీనా సహా 40కిపైగా దేశాల్లో ఈ వ్యాక్సిన్‌కు అనుమతులు లభించాయి. ఇప్పుడు ఆ జాబితాలో భారత్ కూడా చేరింది. క్యూడెంగా ప్రభావంపై నిర్వహించిన ట్రైడ్స్ ఫేజ్-3 క్లినికల్ అధ్యయనంలో 20 వేల మందికిపైగా పిల్లలు, యువత పాల్గొన్నారు. సుమారు నాలుగున్నరేళ్ల పరిశీలనలో ఆసుపత్రిలో చేరే పరిస్థితిని 84 శాతం వరకు తగ్గించినట్లు గుర్తించారు. ప్రయోగశాల పరీక్షల్లో నిర్ధారిత డెంగీ కేసులపై దాదాపు 61 శాతం రక్షణ కల్పించినట్లు వెల్లడైంది. గతంలో సోకిన వారికైనా, సోకని వారికైనా తీవ్రమైన డెంగీ ప్రమాదాన్ని తగ్గించడంలో మంచి ఫలితాలు కనిపించాయి. వైరస్ రకాన్ని బట్టి ప్రభావంలో కొంత తేడా ఉన్నప్పటికీ మొత్తం ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో ఈ వ్యాక్సిన్ ధరను ఇంకా ప్రకటించలేదు. అయితే హైదరాబాద్‌కు చెందిన 'బయోలాజికల్-ఈ'తో టకెడా ఇప్పటికే ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి ఐదు కోట్ల డోసులు తయారు చేసే సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయంగా తయారీ ప్రారంభమైతే ధరలు తగ్గే అవకాశముందని భావిస్తున్నారు. మొదట ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుబాటులోకి వస్తుందా, లేక ప్రభుత్వ టీకా కార్యక్రమంలో చేర్చుతారా అన్న విషయంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ప్రతి 10 మంది భారతీయుల్లో 9 మందికి కొలెస్ట్రాల్ సమస్య.. ఐసీఎంఆర్ స్టడీలో షాకింగ్ నిజాలు

భారతీయుల ఆరోగ్యంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-ఇండియా డయాబెటిస్ (ఐసీఎంఆర్-×చీణ×ూదీ) నిర్వహించిన జాతీయ స్థాయి అధ్యయనంలో అత్యంత ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశంలో ప్రతి 10 మంది వయోజనుల్లో దాదాపు 9 మంది (87.3 శాతం) ఏదో ఒక రకమైన 'డైస్లిపిడెమియా'తో బాధపడుతున్నారని ఈ సర్వే తేల్చింది. డైస్లిపిడెమియా అంటే రక్తంలో కొవ్వుల (లిపిడ్స్) నిష్పత్తి అసాధారణంగా ఉండటం. సాధారణ భాషలో చెప్పాలంటే.. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) లేదా ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉండటం, మంచి కొలెస్ట్రాల్ ( హెచ్‌డీఎల్) తక్కువగా ఉండటం. ఇది గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతుంది. ప్రఖ్యాత 'జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీ'లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం దేశవ్యాప్తంగా 23,665 మంది నుంచి శాంపిల్స్ సేకరించి విశ్లేషించారు. ఈ సర్వే ఫలితాలు కొలెస్ట్రాల్ సమస్య అనేది కొద్దిమందికి మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశవ్యాప్తంగా సర్వసాధారణ ఆరోగ్య సమస్యగా మారిపోయిందని స్పష్టం చేశాయి.

# గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం.. రైతులకు మంత్రి తుమ్మల పిలుపు..

ఖమ్మం జిల్లా: కొనిజర్ల మండలం అంజనాపురంలో నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులకు 100 శాతం ఇన్సూరెన్స్ ఇవ్వాలి

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జోక్యం చేసుకోవాలి:
-రైతు సంఘం నాయకులు

మధిర, తెలంగాణ పత్రిక; జులై 20:

సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన మిర్చి రైతులకు 100 శాతం ఇన్సూరెన్స్ పరిహారం వెంటనే అందించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మధిర తాసిల్దార్ కార్యాలయం ముందు కోల్డ్ స్టోరేజ్ మిర్చి బాధిత రైతులు ధర్నా నిర్వహించి, తాసిల్దార్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ప్రమాదం జరిగి మూడు నెలలు గడుస్తున్నా బాధిత రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పెట్టుబడులకు నిధులు లేక, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, అప్పుల చెల్లింపుల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్థానిక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించి బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొంతు రాంబాబు, జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్, కన్వీనర్ దివెల్ల వీరయ్య, సీతారాం రెడ్డి, నాయకులు మడిపల్లి గోపాలరావు, మందడపు ఉపేంద్ర, పడకంటి మురళి తదితరులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలి

-మధిర ప్రెస్ క్లబ్ డిమాండ్
-రైల్వే పాసుల పునరుద్ధరణ,ఇళ్ల స్థలాల కేటాయింపు అత్యంత ఆవశ్యకం.
-జర్నలిస్టుల కుటుంబాల భద్రత కోసం సమగ్ర ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి
-న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతాం : ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పాగిబాలస్వామి, చేకూరి వినోద్

మధిర, తెలంగాణ పత్రిక; జులై 20:

సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, పాలకులు-ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్ డిమాండ్ చేశారు.సోమవారం మధిర ప్రెస్ క్లబ్‌లో



జరిగిన కీలక సమావేశంలో వారు మాట్లాడుతూ,ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు నేడు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో అమల్లో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని వారు కోరారు.ప్రమాదకరమైన పరిస్థితుల్లో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల కుటుంబాల భద్రత దృష్ట్యా సమగ్ర ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని,అత్యవసర ఆరోగ్య సేవలు పొందేందుకు వీలుగా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని స్పష్టం చేశారు.ప్రజాసేవలో నిరంతరం తరిస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన అమలు చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో జర్నలిస్టులు మక్కెన నాగేశ్వరరావు, కొంగర మురళి, మిరియాల శ్రీనివాసరావు,పల్లపోతు ప్రసాదరావు,సుంకర సీతారాములు,పసుపులేటి శ్రీనివాసరావు,వేముల నవీన్ కుమార్,దుబాసి రాజేష్,గణేష్,శ్యాంబాబు, వి.రాము,కె.కిషోర్,కోన నరసింహారావు,గద్దల కళ్యాణ్, కోట వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ట్రైల్ రన్ గా సీఎం బ్రేక్ ఫాస్ట్..

-సీఎం బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న విద్యార్థులు

మధిర, తెలంగాణ పత్రిక; జులై 20:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సి.యం బ్రేక్ పాస్ట్ కార్యాక్రమాన్ని పైలట్ ప్రాజెక్ లో భాగంగా మధిర మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇస్కాన్ టెంపుల్ వారి హరే రామ హరే



కృష్ణ ట్రస్ట్ వారు అందించారు. ఈ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని సుమారుగా మధిర మండలంలోని 53 ప్రభుత్వ విద్యాసంస్థలకు సోమవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ +.శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఈ రోజు బ్రేక్ ఫాస్ట్ అందించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులుకు మొదటిరోజు ట్రైలర్ రన్ గా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ వారు, అధ్యాపకులు, అధ్యాపకేత్ర బృందం పాల్గొన్నారు.

# మధిరలో విద్యార్థులతో మహాత్మా గాంధీ శాంతి సేన మానవహారం

మధిర, తెలంగాణ పత్రిక; జులై 20:

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద లడక్ సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్చుంగ్ చేపట్టిన నిరాహార దీక్షను బలవంతంగా విరమింపజేయడాన్ని ఖండిస్తూ, పార్లమెంట్ సమావేశాల్లో కాక్రోచ్ జనతా పార్టీ ప్రస్తావించిన అంశాలపై సమగ్ర చర్చలు జరగాలని కోరుతూ మధిర పట్టణంలో మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజి దగ్గర నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో గాంధీ శాంతి సేన ప్రతినిధులు విద్యార్థుల సమస్యలు, నీట్ పరీక్షలపై వ్యక్తమవుతున్న ఆందోళనలు, విద్యా వ్యవస్థలో పారదర్శకత వంటి



అంశాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.సోనమ్ వాంగ్చుంగ్ చేపట్టిన నిరాహార దీక్ష దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువతలో చర్చనీయాంశంగా మారిందని, ప్రజాస్వామ్య పద్ధతిలో చేపట్టిన నిరసనలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై రాజకీయాలకు అతీతంగా చర్చించి, తగిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు విద్యా రంగంలో నమ్మకం, పారదర్శకత పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ శాంతి సేన సభ్యులు మొగిలి శ్రీను,బొక్క పుష్పరావు,రావూరి వాసు ,కోనేటి సతీష్ ,అనిల్ కుమార్ పవన్,పండు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# ఎస్‌ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలి -- దుద్దిళ్ల శీను బాబు

మధిర, తెలంగాణ పత్రిక; జులై 20:

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా ఎస్‌ఐఆర్ ఇన్‌చార్జ్ దుద్దిళ్ల శీను బాబు ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌ఐఆర్ ఇన్‌చార్జ్‌లు, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శీను బాబు మాట్లాడుతూ ఎస్‌ఐఆర్ ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఒక్క అర్హత ఓటరు కూడా మిగిలిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించి అవసరమైన ఫారాలను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇన్‌చార్జ్‌లు, సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేసి ప్రతి ఓటును కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, అజయ్ మల్లెల, సూపర్‌వైజర్లు వంగవీటి రాజశేఖర్, షేక్ జాకీర్ హుస్సేన్, బిట్రా ఉద్దండయ్య,



కమలాకర్, సాలిక సురేష్, దురిశెట్టి జగన్నాథ్, గొల్లమందల శీను,దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## అంతర్జాతీయ ఉద్రిక్తతల ఎఫెక్ట్.. భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

**నష్టాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు**
**అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో ఇన్వెస్టర్ల అప్రమత్తత**
**443 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 96 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ**
**బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి**
**లాభాల్లో ముగిసిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు**



అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితికి తోడు, దేశీయంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి దారితీసింది. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 443 పాయింట్లు నష్టపోయి 77,708.52 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 96 పాయింట్లు క్షీణించి 24,238.50 వద్ద ముగిసింది. మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీకి 24,300--24,400 జోన్ తక్షణ నిరోధకంగా కొనసాగుతోంది. ఈ స్థాయిని నిలకడగా అధిగమిస్తేనే బుల్స్ పట్టు సాధించి, సూచీ 24,500--24,600 స్థాయిల వైపు పయనించే అవకాశం ఉంటుంది. ఒకవేళ సూచీ కిందకు వస్తే, 24,100 వద్ద తక్షణ మద్దతు లభిస్తుందని, ఈ స్థాయిని కోల్పోతే లాభాల స్వీకరణ పెరిగి 24,000 సైకలాజికల్ మార్క్ వరకు పడిపోవచ్చని హెచ్చరిస్తున్నారు. సెషన్ మొత్తంలో బ్యాంకింగ్ షేర్లపై అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతి సుజుకి ఇండియా షేర్లు నిఫ్టీలో టాప్ లూజర్లుగా నిలిచాయి. సూచీలు నష్టపోయినప్పటికీ, బ్రాడర్ మార్కెట్ మాత్రం రాణించడం గమనార్హం. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.6 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.16 శాతం లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు తీవ్రంగా నష్టపోగా, నిఫ్టీ ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తొమ్మిదో రోజుకు చేరడం, ముఖ్యంగా హర్మూజ్ జలసంధిపై ఉద్రిక్తతలు కేంద్రీకృతమవ్వడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీనపరిచిందని విశ్లేషకులు పేర్కొన్నారు.

## ఓటమిని జీర్ణించుకోలేకపోయారా?..

### అర్జెంటీనా ప్రవర్తన సిగ్గుచేటంటున్న ఫుట్‌బాల్ ప్రపంచం!

ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్లో స్పెయిన్ చేతిలో ఓటమి పాలైన తర్వాత డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. నిన్న న్యూయార్క్ న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన హోరాహోరీ ఫైనల్లో స్పెయిన్ 1-0 తేడాతో అర్జెంటీనాను ఓడించి రెండోసారి విశ్వవిజేతగా నిలిచింది. అయితే, మ్యాచ్ అనంతరం జరిగిన పరిణామాలు ఫుట్‌బాల్ ప్రపంచంలో పెద్ద దుమారం రేపాయి. అర్జెంటీనా ఆటగాళ్లు, అభిమానుల ప్రవర్తన సంస్కారహీనంగా ఉందని, క్రీడాస్ఫూర్తికి మాయని మచ్చ తెచ్చిందని పలువురు విశ్లేషకులు మండిపడుతున్నారు. మ్యాచ్ ముగిసిన తర్వాత రన్నరప్ పతకాలు అందుకున్న అర్జెంటీనా ఆటగాళ్లు, కొత్త ఛాంపియన్లను అభినందించకుండా మైదానం నుంచి వెళ్లిపోయారు. స్పెయిన్ జట్టు ట్రోఫీని స్వీకరించేందుకు సిద్ధమవుతుండగా, లియోనెల్ మెస్సీ సహా అర్జెంటీనా ఆటగాళ్లందరూ మైదానంలో మరోవైపుకు వెళ్లి వీపు చూపిస్తూ నిలబడ్డారు. అంతకుముందు అర్జెంటీనా పతకాలు అందుకుంటున్నప్పుడు స్పెయిన్ ఆటగాళ్లు చప్పట్లతో అభినందనలు తెలిపినా, అర్జెంటీనా మాత్రం ఆ గౌరవాన్ని తిరిగి ఇవ్వలేదు. ఇది ఫుట్‌బాల్ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇక, టోర్నమెంట్‌లో అత్యుత్తమ ఆటగాడిగా నిలిచిన స్పెయిన్ మిడ్‌ఫీల్డర్ రోడ్రి 'గోల్డెన్ బాల్' అవార్డు అందుకుంటున్నప్పుడు స్టేడియంలోని అర్జెంటీనా అభిమానులు 'మెస్సీ, మెస్సీ' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ పరిణామం అక్కడి వాతావరణాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఈ ఘటనలపై +శుశ్రీ.ఎశీఎ కథనం ప్రకారం.. టాక్‌స్పోర్ట్ బ్రాడ్‌కాస్టర్ అడ్రియన్ దర్హమ్ తీవ్రంగా స్పందించారు. "వారిలో కనీస సంస్కారం లేదు. ఈ రోజు వారు సిగ్గుపడే రీతిలో ప్రవర్తించారు. ఫైనల్లో ఓటమిని వారు అంగీకరించలేకపోతున్నారు. అర్జెంటీనా జట్టు ఈ ఆటకు, ప్రపంచకప్‌కు పూర్తి అవమానం" అని ఆయన ఘాటుగా విమర్శించారు. "ప్రపంచకప్ చరిత్రలోనే అత్యంత సులువైన గ్రూప్‌లో డ్రా పొంది, నాకౌట్ దశలో కష్టపడి గెలిచి, ఇక్కడికొచ్చి తమను తాము అవమానించుకున్నారు" అని దర్హమ్ వ్యాఖ్యానించారు. టోర్నీ ఆద్యంతం అర్జెంటీనాకు అనుకూలంగా అనేక నిర్ణయాలు వచ్చాయని ఆయన ఆరోపించారు. నిజానికి ఫైనల్ ముగిసిన వెంటనే అర్జెంటీనా ఆటగాళ్లలో అసహనం కట్టలు తెంచుకుంది. దాంతో స్పెయిన్ ఆటగాళ్లపై దురుసుగా ప్రవర్తించారు. స్పెయిన్ ఆటగాళ్లతో గొడవకు దిగినందుకు లియాండ్రో పరేడెస్‌కు రెడ్ కార్డ్ చూపించారు. అంతకుముందు ఆట అదనపు సమయంలో ఎంజో ఫెర్నాండెజ్ కూడా రెండో ఎల్లో కార్డ్‌తో మైదానం వీడాడు. దీంతో ప్రపంచకప్ ఫైనల్లో రెడ్ కార్డ్ పొందిన ఆరో ఆటగాడిగా నిలిచాడు. ఈ విజయంతో స్పెయిన్ రెండోసారి ప్రపంచకప్ గెలవడమే కాకుండా వరుసగా 38 మ్యాచ్‌లలో అపజయం ఎరుగని యూరోపియన్ జట్టుగా రికార్డు సృష్టించింది. అయితే, స్పెయిన్ చారిత్రక విజయం కంటే అర్జెంటీనా వివాదాస్పద ప్రవర్తనే ఎక్కువగా చర్చనీయాంశంగా మారింది.

ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్లో అర్జెంటీనాపై స్పెయిన్ విజయం
ట్రోఫీ వేడుకలో స్పెయిన్‌ను అవమానించిన అర్జెంటీనా ఆటగాళ్లు
ట్రోఫీ వేడుకకు వీపు చూపిన మెస్సీ సేన..
ఇది సిగ్గుచేటన్న విశ్లేషకులు
గోల్డెన్ బాల్ అవార్డు సమయంలో మెస్సీ పేరుతో అభిమానుల నినాదాలు
మ్యాచ్‌లో, ఆ తర్వాత ఇద్దరు అర్జెంటీనా ఆటగాళ్లకు రెడ్ కార్డులు



# క్రీడలు

## అన్ని విమర్శలకు రోహిత్ శర్మ సమాధానం ఇదే...

### పాక్ మాజీ క్రికెటర్ ప్రశంసలు

**-ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ అద్భుతమని కమ్రాన్ అక్మల్ ప్రశంస**
**-తన భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు రోహిత్ బ్యాట్‌తోనే జవాబిచ్చాడని వ్యాఖ్య**
**-రోహిత్, కోహ్లీ ఎప్పుడు రిటైర్ అవ్వాలో వారే నిర్ణయించుకుంటారని పేర్కొన్న అక్మల్**
**-భారత ఓటమికి పేలవమైన బౌలింగే కారణమని విశ్లేషణ**
**-కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించకపోవడం జట్టుకు నష్టం చేసిందని అభిప్రాయం**




ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో టీమిండియా ఓడినా, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ చేసిన సెంచరీపై పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ ప్రశంసల వర్షం కురిపించాడు. రోహిత్ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు, విమర్శలకు ఈ సెంచరీయే సరైన సమాధానమని అభిప్రాయపడ్డాడు. లార్డ్స్‌లో రోహిత్ (138) ఆడిన ఇన్నింగ్స్ ఒక "స్టేట్‌మెంట్ ఇన్నింగ్స్" అని, 50 ఓవర్ల ఫార్మాట్‌లో తానెందుకు అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడో మరోసారి నిరూపించుకున్నాడని అక్మల్ అన్నాడు. "2027 ప్రపంచకప్ జట్టులో రోహిత్‌కు చోటు దక్కదంటూ వదంతులు వ్యాపించాయి. కానీ, ఈ రోజు తన బ్యాట్‌తోనే వాటన్నింటికీ రోహిత్ సమాధానం చెప్పాడు" అని అక్మల్ ఒక పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు. రోహిత్, విరాట్ కోహ్లీ లాంటి గొప్ప ఆటగాళ్లు ఎప్పుడు తప్పుకోవాలో వారే నిర్ణయించుకుంటారని, ఎవరూ వారిని బయటకు పంపలేరని స్పష్టం చేశాడు. భారత క్రికెట్ కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారిని ప్రదర్శన ఆధారంగా అంచనా వేయాలని సూచించాడు. అయితే, ఈ మ్యాచ్‌లో భారత ఓటమికి పేలవమైన బౌలింగే కారణమని అక్మల్ విశ్లేషించాడు. ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ వంటి బౌలర్లు భారీగా పరుగులు ఇవ్వడం, స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించకపోవడం జట్టును దెబ్బతీసిందని అన్నాడు. "ప్రధాన బౌలర్లే 70 నుంచి 100 పరుగులు ఇస్తే మ్యాచ్ గెలవడం కష్టం. కుల్‌దీప్ ఉండుంటే వికెట్లు తీసి ఫలితాన్ని మార్చేవాడేమో" అని అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 387/5 భారీ స్కోరు చేయగా, భారత్ 360/7 వద్ద పరిమితమై 27 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దీంతో సిరీస్‌ను 2-1 తేడాతో ఇంగ్లండ్ కైవసం చేసుకుంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143